# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం


రిపోర్టర్లు కావలెను

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 277 | హైదరాబాద్ | బుధవారం | 19-03-2025 | పేజీలు: 08




## సన్‌రైజర్స్ ఘన విజయం

చెలరేగిన సన్‌రైజర్స్ బ్యాటర్లు

సెంచరీతో కదం తొక్కిన ఇషాన్ కిషన్

రాణించిన హెడ్, క్లాసెన్, నితీశ్ రెడ్డి

రాజస్థాన్‌పై

44 పరుగుల తేడాతో విజయం

ప్రజాక్షేత్రం, హైదరాబాద్, మార్చి 23:
ఐపీఎల్ 2025 రెండవ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ తలపడ్డాయి. తొలి మ్యాచ్ ఆడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 44 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. సొంత గడ్డపై రాజస్థాన్ రాయల్‌స్‌ను చిత్తు చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ ఆరు వికెట్లకు 286 పరుగులు చేసింది. 287 లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన రాజస్థాన్ 242 పరుగులకే పరిమితమైంది. 5 వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసి ఓటమి పాలైంది. ధ్రువ్ జురేల్, సంజుశాంసన్ ఇద్దరూ హాఫ్ సెంచరీలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. శుభమ్ దూబే, హిట్ మేయర్ చివరి వరకూ ప్రయత్నించారు.

2





## శ్రీరామనవమికి రావాలని సీఎంకు ఆహ్వానం

ప్రజాక్షేత్రం, హైదరాబాద్, మార్చి 23 :
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో వైభవంగా నిర్వహించే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి కొండా సురేఖ, దేవస్థానం అర్చకులు ఆహ్వానించారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును మంత్రి కొండా సురేఖ ఆహ్వానం అందించారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన భూసేకరణ సహా ఇతర వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ, నిధులకు సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని ఈ సందర్భంగా అధికారుల్ని ఆదేశించారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలం



### బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి

### 27న కరీంనగర్ వేదికగా రజతోత్సవ సభ

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ప్రజాక్షేత్రం, కరీంనగర్, మార్చి 23 :
తెలంగాణలో గత 14 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో ఉచిత పథకాల పేరుతో ప్రజలను మోసగించి, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా వెనక్కు తగ్గిందని ఆయన ఆరోపించారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను తిలోదకాలు ఇచ్చిందని మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడానికి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు నిర్వహించాలని ఆయన నిర్ణయించారు. ఇప్పటికే సూర్యాపేటలో భారీ బహిరంగ సభను నిర్వహించిన కేటీఆర్, మార్చి 23న కరీంనగర్ పర్యటనకు

మిగతా 2వ పేజీలో..

## రైతులని ప్రభుత్వం ఆదుకోవాలి

### వడగండ్ల వాన తో నష్టపోయిన పంట పరిశీలన

### మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్

ప్రజాక్షేత్రం, సిద్దిపేట మార్చి 23 :
సిద్దిపేట నియోజకవర్గం, నారాయణరావు పేట మండలం, లక్ష్మీదేవి పల్లి గ్రామంలో నిన్నటి రాత్రి కురిసిన అకాల వడగండ్ల వానకు నష్టపోయిన పంటను పరిశీలించడం జరిగింది.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.వడగండ్ల వాన వల్ల పంట నష్టం జరిగింది అని రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తుంది అని,రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది తెలిపారు . రైతుబంధు రూపంలో కేసీఆర్ రైతులకు నేరుగా సహాయం చేశాడు అనే విషయాన్ని తెలియపరిచాడు .వాన కాలం యాసంగి రైతుబంధు 15000 వెంటనే విడుదల చేయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు .పంటల భీమా ఉండి ఉంటే రైతులకు ఇంత నష్టం ఉండేది కాదు రైతులకు మూడు పంటల బీమా రాలేదు అని వివరించారు.రుణమాఫీ చేయలేదు కానీ ఇచ్చామని అసెంబ్లీలో అబద్ధాలు మాట్లాడుతున్నారు ఎద్దేవ చేశారు.కాంగ్రెస్ అసమర్థ పాలన వల్ల నీళ్లులేక పంటలు ఎండిపోతున్నాయి అని, ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు అని మాట్లాడారు .వడగండ్ల వాన



నష్టపోయిన రైతులకు వెంటనే ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలి ప్రభుత్వాన్ని కోరారు .వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి,నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు .




## కారును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

ఒకే కుటుంబం చెందిన ముగ్గురు మృతి

02

## మైనారిటీలను చెడుగా చూపించేలా బీజేపీ వ్యూహం

02

## ఇజ్రాయెల్ వైమానిక దాడి

02



## ఏప్రిల్ నుంచి సన్న బియ్యం

- తెల్లరేషన్ కార్డు దారులకు పంపిణీ
- ఉత్తమ్ కుమార్ రెడ్డి
- కృష్ణా జలాల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం
- నల్లగొండ అభివృద్ధిపై బీఆర్ఎస్ వైఫల్యం
- కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ప్రజాక్షేత్రం, సూర్యాపేట, మార్చి 23:
సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్ పహాడ్ వద్ద మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణలో సన్న బియ్యం పంపిణీ, నల్లగొండ జిల్లాకు సంబంధించిన అభివృద్ధి ప్రణాళికలు, కాంగ్రెస్ భవిష్యత్ లక్ష్యాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 'తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఏప్రిల్ నెల నుండి సన్న బియ్యం అందుబాటులోకి వస్తుంది. ముఖ్యంగా హుజూర్ నగర్ నుండే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరాం.' అని తెలిపారు. తెలంగాణలో 84% మందికి సన్న బియ్యం అందించనున్నామని, ఇది మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలలో ఒకటి, ప్రజల కడుపు నింపే ప్రణాళికను

మిగతా 2వ పేజీలో..

## డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ నిజస్వరూపం బహిర్గతం

### తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలు

### దక్షిణ భారత అభివృద్ధిపై బీజేపీ దృక్పథం

### కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు



ప్రజాక్షేత్రం, హైదరాబాద్, మార్చి 23 :
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రసంగంలో కీలక అంశాలు వెలువడ్డాయి. ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నిజస్వరూపం బయటపడిందని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన సమావేశంలో ఈ రెండు పార్టీలు పోటీపడి మాట్లాడిన తీరు, దేశంలో లేని సమస్యను సృష్టించి బీజేపీకి వ్యతిరేకంగా కలిసి పనిచేయడం, వారి అసలు ఉద్దేశ్యాన్ని బహిర్గతం చేసిందని తెలిపారు. డీలిమిటేషన్ అంశంపై ఇప్పటివరకు పార్లమెంట్‌లో కానీ,

మిగతా 2వ పేజీలో..



## కేసీఆర్ కు దొంగనోట్ల ప్రెస్

- బీఆర్ఎస్ అధినాయకుడికి బీదర్‌లో దొంగనోట్లు ముద్రించే ప్రింటింగ్ ప్రెస్
- గత ఎన్నికల్లో దొంగనోట్లు పంచారు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

ప్రజాక్షేత్రం, హైదరాబాద్, మార్చి 23 :
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను తీవ్రంగా విమర్శించారు. ఆదివారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో

మిగతా 2వ పేజీలో..

## రాజకీయ ఏకీకరణపై కొనసాగుతున్న వివాదం

- దక్షిణాది రాష్ట్రాల హక్కులపై బీజేపీ మౌనం ఎందుకు?
- హైదరాబాద్‌లో బహిరంగ సభ
- రాబోయే రాజకీయ మార్పులకు శ్రీకారం?
- డీలిమిటేషన్ అంశంపై కేకే కీలక వ్యాఖ్యలు

2



# కారును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

- **ముగ్గురి మరణం**

**ప్రజాక్షేత్రం, హైదరాబాద్, మార్చి 23 :**

సూర్యాపేట జిల్లాలో ఈరోజు సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు, ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకే కుటుంబా నికి చెందిన నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటన చివ్వెంల మండలం బీబీగూడెం శివారులో చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు, కారు బలంగా ఢీకొనడంతో దంపతుల తోపాటు ఎనిమిదేళ్ల కుమార్తె, ఘటనా స్థలంలో నే మృతి చెందగా.. మరో నలుగురికి తీవ్ర గాయాల య్యాయి. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఖమ్మం నుంచి సూర్యాపేట వెళ్తున్న బస్సు బీబీగూడెం శివారులో ఎదురుగా వస్తున్న కారును ఆర్టీసీ బస్సు ఢీకొనడం తో ఈ ప్రమాదం జరిగింది. పెద్ద శబ్దం రావడంతో హుటా హుటిన స్థానికులు పెద్ద ఎత్తున ఘటనాస్థలానికి చేరుకున్నారు.

ప్రమాదానికి సంబంధించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటీన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వెంటనే క్షతగాత్రులను ఏరియా ఆస్పత్రికి తరలించారు. బస్సు, కారు రెండు వేగంగా రావడం, మూల మలుపు తీసుకొనే క్రమంలో కారు అదుపు తప్పి బస్సును ఢీకొట్టిందని పోలీసులు తెలిపారు.

ఈ ఘటనలో కారు నుజ్జునుజ్జయింది. కారు వెనుక సీటులో కూర్చొన్న గడ్డం రేణుక, రితిక(8), మరో చిన్నారి బాలుడు, డ్రైవర్ పక్కన కూర్చొన్న గడ్డం రవీందర్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఘటనా స్థలంలో కారులో నుంచి మృతదేహాలను అతికష్టం మీద బయటకు తీసిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

ఇప్పటికే వారి బంధువు లకు సమాచారం ఇచ్చారు. అయితే, కేసు నమోదు చేసుకున్న పోలీసులు, కారు వేగంగా రావడం వల్ల ఈ ప్రమాదం జరిగిందా? బస్సు వేగంగా రావడం వల్లా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కారులో బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది, మృతులంతా ఒకే కుటుం బానికి చెందినవారు కావ డంతో విషాద ఛాయలు అలముకున్నాయి.

# మైనారిటీలను చెడుగా చూపించేలా బీజేపీ వ్యూహం

- **వక్ఫ్ బిల్లుతో వారి రాజ్యాంగంపై దాడి**
- **కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్**

**ప్రజాక్షేత్రం, హైదరాబాద్, మార్చి 23 :**

బిజెపి ప్రభుత్వం తిసుకురాబొతున్న 'వక్ఫ్ బిల్లు'పై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సామాజిక సామరస్యాన్ని దెబ్బతీస్తుందని, మైనారిటీలను చెడుగా చూపిస్తుందని బీజేపీపై విమర్శలు చేశారు. ముస్లింలు వారి మతపరమైన సంప్రదాయాలను నిర్వహించే హక్కుని కోల్పోవడంతో పాటు వక్ఫ్ పరిపాలనను బలహీన పరచడం వంటి లోపాలు బిల్లులో ఉన్నాయని ఆరోపించారు. తప్పుడు ప్రచారం చేసి, మైనారిటీలను చెడుగా చూపించడమే బీజేపీ వ్యూహమని అన్నారు. వక్ఫ్ బిల్లు రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించారు. 'వక్ఫ్ సవరణ బిల్లు 2024 అనేది బీజేపీ వ్యూహంలో భాగం. మన ప్రత్యేకమైన బహుళ మత సమాజంలో శతాబ్ధాల నాటి సామాజిక సామరస్య బంధాలను దెబ్బతీసేందుకు నిరంతరం ప్రయత్నం చేస్తోంది. తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేస్తోంది. పక్షపాతాలను సృష్టిస్తోంది. తద్వారా వారిని చెడుగా చూపించడం, మతంతో సంబంధం లేకుండా పౌరుల సమాన హక్కులను, రక్షణ హామీలను ఇచ్చే రాజ్యాంగాన్ని నీరుగార్చడం' అని అన్నారు.

ఎన్నికల్లో లాభాల కోసం మన సమాజాన్ని, మైనారిటీ వర్గాల సంప్రదాయాలను, సంస్థల్ని కించపరిచడం బీజేపీ వ్యూహమని అన్నారు. 'వక్ఫ్‌లను నిర్వహించడానికి మునుపటి చట్టాల ద్వారా సృష్టించబడిన అన్ని సంస్థల (జాతీయ మండలి, రాష్ట్ర బోర్డులు, ట్రిబ్యునళ్లు) అధికారాలు కోల్పోయేలా, ఉద్దేశపూర్వకంగా సమాజం తన స్వంత మత సంప్రదాయాలు, వ్యవహారాలను నిర్వహించుకునే హక్కును కోల్పోయేలా చురుకుగా ప్రయత్నిస్తున్నాయి' అని జైరాం రమేష్ అన్నారు. వక్ఫ్ భూముల్ని ఆక్రమించిన వారిని రక్షించడానికి ఇప్పుడు చట్టంలో రక్షణలు ప్రవేశపెడుతున్నారని ఆరోపించారు.

# రాజకీయ ఏకీకరణపై కొనసాగుతున్న వివాదం

- **దక్షిణాది రాష్ట్రాల హక్కులపై బీజేపీ మౌనం ఎందుకు?**
- **హైదరాబాద్‌లో బహిరంగ సభ**
- **రాబోయే రాజకీయ మార్పులకు శ్రీకారం?**
- **డీలిమిటేషన్ అంశంపై కేకే కీలక వ్యాఖ్యలు**

**ప్రజాక్షేత్రం, హైదరాబాద్, మార్చి 23 :**

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు డీలిమిటేషన్ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో పొలిటికల్ యూనిటీ (రాజకీయ ఏకీకరణ) గురించి అనేక ప్రయత్నాలు జరిగినప్పటికీ, ఇప్పటికీ వివాదం కొనసాగుతూనే ఉందని ఆయన పేర్కొన్నారు. చెన్నైలో ఇటీవల జరిగిన దక్షిణాది రాష్ట్రాల సమావేశం గురించి మాట్లాడుతూ, ఈ మీటింగ్‌కు తెలంగాణ ప్రభుత్వం పూర్తి మద్దతు ప్రకటించిందన్నారు.

కే. కేశవరావు మాట్లాడుతూ, డీలిమిటేషన్ అనేది కేవలం పార్లమెంట్‌లో సీట్ల పెంపు గురించి కాదని, ప్రతి రాష్ట్రానికి బలమైన ప్రతినిధిత్వం ఉండాలని కోరే ప్రక్రియ అని వివరించారు. ప్రతి జనాభా గణన తర్వాత ఇదే వివాదం మళ్లీ మళ్లీ తెరపైకి వస్తుందని గుర్తు చేశారు. ప్రధానంగా ఫెడరలిజం నశిస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 'మోడీ - అమిత్ షా ఫెడరలిజాన్ని పూర్తిగా మర్చిపోయారు. సెంట్రల్ లిస్ట్‌ను పెద్దది చేశారు, స్టేట్ లిస్ట్‌ను తగ్గించారు. ఫలితంగా, రాష్ట్రాల హక్కులు పోతున్నాయి' అని కేశవరావు వ్యాఖ్యానించారు.

డీలిమిటేషన్ అంశంపై బీజేపీ మౌనంగా ఉంటోందని, ఉత్తరాది రాష్ట్రాల్లో అస్సాం, జమ్మూకాశ్మీర్ వంటి ప్రాంతాల్లో సీట్ల సంఖ్య పెంచే ప్రయత్నం చేస్తూనే, దక్షిణాదిలో మాత్రం విస్మరించడం దారుణమని అన్నారు. తెలంగాణకు సీట్ల పెంపుపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. 'సీట్లు పెంచండి అని అడగడం వల్ల రాష్ట్రాల హక్కులు దక్కుతాయి. కానీ అమిత్ షా తన స్థాయికి తగ్గట్టుగా మాట్లాడడం లేదు. అలాంటి మైండ్‌సెట్‌తో సమస్యల పరిష్కారం కాదు' అని కేశవరావు విమర్శించారు.

కేశవరావు ఇందిరా గాంధీ హయాంలో ఇలాంటి సమస్యలే ఎదురయ్యాయని గుర్తు చేశారు. అయితే, డీలిమిటేషన్ వ్యవహారంలో ప్రస్తుతం కథానాయకుడు స్టాలిన్ అయినా, హీరో మాత్రం రేవంత్ రెడ్డేనని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'హైదరాబాద్‌లో బహిరంగ సభ పెడతామని ప్రకటించడం దక్షిణాది రాష్ట్రాల కోసం కీలక పరిణామం. ఇది రాబోయే రాజకీయ అజెండాను మలుపుతిప్పే అవకాశం ఉంది' అని కేశవరావు అభిప్రాయపడ్డారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి

- **మంత్రి పొన్నం ప్రభాకర్**
- **హుస్నాబాద్ అభివృద్ధిపై సమీక్ష**

**ప్రజాక్షేత్రం, హైదరాబాద్, మార్చి 23 :**

సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ ఐఓసీ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిద్ధిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల అదనపు కలెక్టర్లు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. వేసవి కాలం సమీపిస్తున్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పూర్తిగా పారదర్శకం



గా నిర్వహించి, పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వరి కోతలు కొనసాగుతున్న నేపథ్యంలో, కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలన్నారు. రేషన్ కార్డుల పంపిణీ త్వరలో జరగనుంది. ఉగాది నుంచి నల్గొండ జిల్లాలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభమవుతుందని, ప్రజలు సమస్యలు ఎదుర్కొన్నా, అధికారులు వాటిని పరిష్కరించకుండా, మంత్రివర్గ దృష్టికి తేవకుండా ఉంటే, ఆందోళనలకు కారణం అధికారులే అవుతారని మంత్రి హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలం




**మొదటి పేజీ తరువాయి**

సిద్ధమయ్యారు. టీఆర్ఎస్ పార్టీ (ప్రస్తుత బీఆర్ఎస్) స్థాపనకు 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, ఈ నెల 27న కరీంనగర్ వేదికగా రజతోత్సవ సభను నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. ఈ సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించాయి. ఆదివారం బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఇతర కీలక నేతలు కరీంనగర్ చేరుకున్నారు.

కరీంనగర్‌లో పార్టీ కార్యకర్తలు కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన కాన్వాయ్‌లోని వాహనాల కదలికలో ఒక చిన్న ప్రమాదం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ కార్యకర్త శ్రీకాంత్ బైక్, విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుల్ పద్మజను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె కాలు విరగడంతో వెంటనే ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందించారు. ఈ ఘటనకు సంబంధించి కేటీఆర్ స్పందించి, బాధిత కానిస్టేబుల్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆమెకు తగిన చికిత్స అందించాలని ఆసుపత్రి అధికారులను ఆదేశించారు. ఈ సంఘటన తర్వాత కూడా కేటీఆర్ తన షెడ్యూల్ ప్రకారం పార్టీ కార్యకలాపాలను కొనసాగిస్తూ, రాబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు నేతలతో సమీక్షలు నిర్వహించారు.

కేంద్రమంత్రి బండి సంజయ్‌కి కేటీఆర్ కౌంటర్ కరీంనగర్ జిల్లాలో కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన దొంగనోట్ల ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కేంద్రమంత్రిగా ఉన్న బండి సంజయ్ తాము దొంగ నోట్లను ముద్రించారని ఆరోపించడం విచిత్రమని వ్యాఖ్యానించారు. బండి సంజయ్ ఆరోపణలపై స్పందించిన కేటీఆర్, 'మీరు కేంద్రమంత్రిగా ఉండి మమ్మల్ని దొంగలు అంటారు. అయితే, అప్పుడు కర్ణాటకలో మీరే అధికారంలో ఉన్నారు కదా? దర్యాప్తు చేసి నిజాలు బయటపెట్టాల్సింది మీరే!' అని వ్యాఖ్యానించారు. నిరాధార ఆరోపణలు చేయడం బీజేపీ నేతలకు అలవాటైపోయిందని ఆరోపించారు.

దేశంలో జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ (డీలిమిటేషన్) చేపట్టకూడదన్నదే తమ పార్టీ యొక్క స్పష్టమైన డిమాండని కేటీఆర్ తెలిపారు. 'దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోంది. అందుకే, ఈ సమస్యను చర్చించేందుకు దక్షిణాది రాష్ట్రాల సదస్సుకు హాజరయ్యాం.' అని వివరించారు.

బీజేపీ అసలు ముసుగును తొలగించేందుకు, దక్షిణాది రాష్ట్రాలను ఏకతాటిపైకి తేవాలని తమ పార్టీ ప్రయత్నిస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. 'పార్లమెంట్ కొత్త భవనంలో అన్ని సీట్లను లెక్క ప్రకారం ఏర్పాటు చేశారు. కానీ, అసలు సమస్య ఏమిటంటే, బీజేపీ ఉత్తరాదిలో, ముఖ్యంగా అస్సాం, జమ్ముకాశ్మీర్‌లో సీట్లు పెంచుతూనే ఉంది. అయితే, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఎందుకు పెంచడం లేదు?' అని ప్రశ్నించారు.

దక్షిణాది రాష్ట్రాల హక్కుల పరిరక్షణ కోసం పోరాడటం రాజకీయాలకతీతంగా చూడాలని కేటీఆర్ పేర్కొన్నారు. 'ఇక్కడ కాంగ్రెస్, బీఆర్ఎస్ అనే విషయమే కాదు. ముందుగా మనం భారతీయులం. దక్షిణాదికి జరుగుతున్న అన్యాయాన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది.' అని ఆయన స్పష్టం చేశారు.

**కేటీఆర్ పర్యటనలో అపశృతి**

కరీంనగర్ పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాన్వాయ్‌లో ఆదివారం అపశృతి చోటుచేసుకుంది. విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ పద్మజను పార్టీ కార్యకర్త శ్రీకాంత్ బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె కాలు విరిగింది. వెంటనే పార్టీ శ్రేణులు ఆమెను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కేటీఆర్, ఆసుపత్రి అధికారులను సంప్రదించి, ఆమెకు అత్యవసర వైద్యసేవలు అందించాలని సూచించారు.

## కేసీఆర్ కు దొంగనోట్ల ప్రెస్

**మొదటి పేజీ తరువాయి**

మీడియాతో మాట్లాడిన ఆయన, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు బీదర్‌లో దొంగనోట్ల ముద్రణ ప్రెస్ ఉందని సంచలన ఆరోపణలు చేశారు. అక్కడ ముద్రించిన నకిలీ నోట్లే ఎన్నికల సమయంలో పంపిణీ చేసినట్లు ఆరోపించారు. తెలంగాణ బీఆర్ఎస్ పాలనలో తీవ్రంగా అప్పులపాలైందని, ప్రస్తుతం రాష్ట్రంపై రూ.6 లక్షల కోట్లకు పైగా అప్పు ఉందని ప్రభుత్వమే అంగీకరిస్తోందని తెలిపారు. ప్రభుత్వ భూములు అమ్మకుండా ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని, కమీషన్ల వ్యవస్థ మరింత పెరిగి 15 నుంచి 18 శాతానికి చేరిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చిందని, కానీ ఆ హామీలను అమలు చేయడానికి కనీసం రూ.8 వేల కోట్లకు పైగా నిధులు అవసరమని విమర్శించారు. కాంగ్రెస్ విధానాలను చూస్తే మరికొన్ని నెలల్లో ఉద్యోగులకు జీతాల కోసం కూడా తీవ్ర సంక్షోభం ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. రైతులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకపోతే ప్రభుత్వానికి గట్టి ప్రతిస్పందన ఎదురవుతుందని బండి సంజయ్ హెచ్చరించారు. రైతుల కష్టాలను పట్టించుకోని ప్రభుత్వం బాగుపడదని, రైతులు నిశ్చయిస్తే ప్రభుత్వాలే మార్చగలరని అన్నారు. నరేంద్రమోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్‌పీవో వ్యవస్థను మరింత బలోపేతం చేయడం అవసరమని ఆయన తెలిపారు.

## ఏప్రిల్ నుంచి సన్న బియ్యం



**మొదటి పేజీ తరువాయి**

కార్యరూపం దిద్దుతున్నామని ఆయన తెలిపారు. సివిల్ సప్లై శాఖ మంత్రిగా ఇది నాకు గర్వకారణమని ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. మాజీ ప్రభుత్వం కాలంలో తెలంగాణకు రావాల్సిన వాటా పూర్తిగా రాబట్టలేకపోయారని విమర్శించారు. 'కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. కానీ, కొత్త ప్రభుత్వం ఈ విషయంలో రాజీపడదు' అని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పాలనలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని ఆరోపించారు. 'బీఆర్ఎస్ ప్రభుత్వ 10 ఏళ్ల పరిపాలనలో నల్లగొండ జిల్లా తీవ్రంగా నష్టపోయింది. అభివృద్ధి కంటే రాజకీయ ప్రయోజనాలే వారికెక్కువ. ఏపీ జలదోపిడీని ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి సమర్థంగా అడ్డుకున్నారు. 10 ఏళ్లు మంత్రిగా పనిచేసిన జగదీశ్ రెడ్డికి ఎస్ఎల్‌బీసీ ఎక్కడ ఉందో తెలుసా?' అని ఆయన అన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు మొహం చూపించబోరని వెంకట రెడ్డి తేల్చి చెప్పారు. 'స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ రికార్డు స్థాయిలో మెజారిటీతో గెలుస్తుంది.' అని ధీమా వ్యక్తం చేశారు. ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు అభివృద్ధిపై గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని విమర్శిస్తూ, 'నేను, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలిసి ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని గత ప్రభుత్వాన్ని వేడుకున్నా, కానీ బీఆర్ఎస్ కనికరించలేదు.' అని పేర్కొన్నారు. ఎస్ఎల్బీసీ సొరంగ మార్గంలో జరిగిన ప్రమాదంపై విచారం వ్యక్తం చేస్తూ, 'ఈ ప్రమాదం మాకు చాలా బాధను కలిగించింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం.' అని అన్నారు.

# సన్‌రైజర్స్ ఘన విజయం

**ప్రజాక్షేత్రం, హైదరాబాద్, మార్చి 23 :**

ఐపీఎల్ 2025 రెండవ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ తలపడ్డాయి. తొలి మ్యాచ్ ఆడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 44 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. సొంత గడ్డపై రాజస్థాన్ రాయల్‌స్‌ను చిత్తు చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ ఆరు వికెట్లకు 286 పరుగులు చేసింది. 287 లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన రాజస్థాన్ 242 పరుగులకే పరిమితమైంది. 5 వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసి ఓటమి పాలైంది. ధ్రువ్ జురేల్, సంజుశాంసన్ ఇద్దరూ హాఫ్ సెంచరీలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. శుభమ్ దూబే, హిట్ మేయర్ చివరి వరకూ ప్రయత్నించారు.

287 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్.. షమి వేసిన తొలి ఓవర్‌లో 16 పరుగులు సాధించింది. సిమర్‌జీత్ సింగ్ బౌలింగ్‌లో అభినవ్ మనోహర్‌కు క్యాచ్ ఇచ్చి యశస్వి జైశ్వాల్ (1) వెనుదిరిగాడు. కెప్టెన్ రియాన్ పరాగ్ (4) కూడా సిమర్‌జీత్ సింగ్ చేతిలో ఔట్ అయ్యాడు. ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీశాడు సిమర్‌జీత్. మహమ్మద్ షమీ చేతి బౌలింగ్‌లో నితీశ్ రాణా (11) పెవిలియన్‌కు చేరుకున్నాడు. అనంతరం ధ్రువ్ జురేల్, సంజుశాంసన్ మంచి భాగస్వామ్యం కొనసాగించారు. రాజస్థాన్ వెంటనే రెండు వికెట్లు కోల్పోయింది. హర్షల్‌పటేల్ బౌలింగ్‌లో క్లాసెన్‌కు క్యాచ్ ఇచ్చి సంజు శాంసన్ (66) పెవిలియన్ బాటపట్టాడు. ఆడం జంపా బౌలింగ్‌లో ధ్రువ్ జురేల్ (70) ఔట్ అయ్యాడు. శుభమ్ దూబే (34), హిట్ మేయర్ (42) అద్భుతంగా రాణించిన ఫలితం లేకుండా పోయింది.

**ఫస్ట్ ఇన్నింగ్స్‌లో..**

హైదరాబాద్ బ్యాటర్లలో ట్రావిస్ హెడ్ (67), ఇషాన్ కిషన్ (106) విధ్వంసం సృష్టించారు. హెడ్ 21 బంతుల్లో అర్ధ శతకం అందుకోగా.. ఇషాన్ 45 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. హెన్రిచ్ క్లాసెన్ (34), నితీశ్ కుమార్ రెడ్డి (30), అభిషేక్ శర్మ (24) కూడా క్రీజులో ఉన్నంతసేపు మెరుపులు మెరిపించారు. రాజస్థాన్ బౌలర్లలో తుషార్ దేశ్‌పాండే 3, మహీశ్ తీక్షణ 2, సందీప్ శర్మ ఒక వికెట్ పడగొట్టారు. జోఫ్రా ఆర్చర్ నాలుగు ఓవర్లలో ఏకంగా 76 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్‌లో చరిత్రలో అత్యధిక పరుగులు ఇచ్చిన బౌలర్‌గా చెత్త రికార్డు మూటగట్టుకున్నాడు.

మరోవైపు.. సిమర్జీత్ సింగ్ రెండు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ షమీ(1), ఆడమ్ జంపా(1), హర్షల్ పటేల్ (2) చొప్పున వికెట్లు తీశారు. కాగా.. ఈ మ్యాచ్ కొత్త రికార్డు నమోదైంది. సన్‌రైజర్స్ చేసిన 286 పరుగులు ఐపీఎల్‌లో రెండో అత్యధిక స్కోరు. ఐపీఎల్‌లో అత్యధిక స్కోరు కూడా ఎస్ఆర్‌హెచ్‌దే. గత ఏడాది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై ఆ జట్టు మూడు వికెట్లకు 287 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ మరోసారి తన రికార్డును తానే బద్దలు గొట్టింది.



## డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ నిజస్వరూపం బహిర్గతం

**మొదటి పేజీ తరువాయి**

కేబినెట్‌లో కానీ ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టంగా తెలిపారు. కానీ కొన్ని రాజకీయ పార్టీలు దక్షిణాదికి అన్యాయం జరుగుతోందన్న తప్పుడు ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నాయని ఆరోపించారు. తమిళనాడులో డీఎంకే పాలన అవినీతితో నిండిపోయిందని, స్టాలిన్ కుటుంబ పాలనపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను దాచిపెట్టేందుకు డీలిమిటేషన్ అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు.భారతీయ జనతా పార్టీ దక్షిణాది ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని, భవిష్యత్తులో కూడా అదే విధంగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. బీజేపీ దక్షిణాదిలో బలపడకూడదన్న కుట్రతో కాంగ్రెస్, డీఎంకే, బీఆర్ఎస్ పార్టీలు కలసి దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజల పట్ల తమ విధేయతను నిరూపించుకున్న బీజేపీ, రాష్ట్రాల్లో ఏ ప్రభుత్వం ఉన్నా వివక్ష లేకుండా అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని స్పష్టం చేశారు.నియోజకవర్గాల పునర్విభజన గురించి చట్ట ప్రక్రియ చాలా స్పష్టమైనదని, ముందుగా జనాభా లెక్కల సేకరణ జరగాల్సి ఉంటుందని, ఆ తర్వాతే చర్చలు, నిర్ణయాలు తీసుకోవచ్చని వివరించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ కలిసి డీలిమిటేషన్ అంశాన్ని కేంద్రంపై దుష్ప్రచారానికి వాడుకోవడం తగదని పేర్కొన్నారు.గత పదిన్నరేళ్లుగా నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందని, సమర్థవంతమైన పరిపాలనతో ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని వివరించారు.

## 50 వేలు దాటిన మరణాల సంఖ్య

- **ఇజ్రాయిల్-హమాస్ యుద్ధం**

**ప్రజాక్షేత్రం, హైదరాబాద్, మార్చి 23 :**

అక్టోబర్ 07, 2023న హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయిల్‌పై దాడి చేసి 1200 మందిని హతమార్చడంతో పాటు 250 మందిని గాజాలోకి బందీలుగా తీసుకెళ్లారు. అప్పటి నుంచి ఇజ్రాయిల్‌హమాస్ మధ్య యుద్ధం కొనసాగుతూనే ఉంది. గాజాలో హమాస్‌ను అంతం చేసేలా ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్(ఐడీఎఫ్) భీకరంగా దాడులు చేస్తోంది. ఇప్పటికే హమాస్ అగ్రనేతల్ని వెతికి వెంటాడి చంపేసింది.ఇదిలా ఉంటే, ఈ యుద్ధంలో పాలస్తీనా భూభాగంలో కనీసం 50,021 మంది మరణించినట్లు గాజాలోని ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది.



## ఇజ్రాయెల్ వైమానిక దాడి

- **హమాస్ కీలక నేత సలాహ్ అల్-బర్దవీల్ హతం**

**ప్రజాక్షేత్రం, హైదరాబాద్, మార్చి 23 :**

ఇజ్రాయెల్ వైమానిక దాడిలో హమాస్ రాజకీయ నేత సలాహ్ అల్‌బర్దవీల్ మరణించాడు. దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్‌లో ఇజ్రాయెల్ వైమానిక దాడిలో హమాస్ రాజకీయ నాయకుడు సలాహ్ అల్‌బర్దవీల్ మరణించారని హమాస్ అధికారులు తెలిపారు. తనపై దాడి జరిగినప్పుడు బర్దవీల్ తన భార్యతో కలిసి ప్రార్థనలు చేస్తున్నాడని హమాస్ తెలిపింది. ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు పదే పదే ఈ యుద్ధం ప్రధాన లక్ష్యం హమాస్‌ను సైనిక, పాలక సంస్థగా నాశనం చేయడమే అని చెప్పారు.

# షెడ్యూల్డ్ కులాల వర్గీకరణపై భిన్న ధృవాలుగా చంద్రబాబు, జగన్: మందకృష్ణ మాదిగ

- ఎస్సీ వర్గీకరణపై జగన్ స్పష్టత ఇవ్వాలని డిమాండ్
- ఆదిమూలపు సురేష్ తో స్క్రిప్ట్ చదివించారని ఆరోపణ
- చంద్రబాబు వర్గీకరణకు అనుకూలంగా ఉన్నారని ప్రశంస
- వైసీపీలో మాదిగలకు ప్రాధాన్యత లేదని విమర్శ



**గుంటూరు మార్చి 22(ప్రజాక్షేత్రం):**

షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణ అంశంపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డిల మధ్య స్పష్టమైన వైరుధ్యం ఉందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ అంశంపై వైఎస్సార్సీపీ వైఖరిని జగన్ స్వయంగా వెల్లడించాలని, ఇది సామాజిక న్యాయమా లేక దళితుల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నమా అనేది తేల్చి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై తీర్మానం జరిగిన అనంతరం వైఎస్సార్సీపీ వైఖరిపై స్పష్టత కొరవడిందని మందకృష్ణ విమర్శించారు. ఈ అంశంపై పార్టీ అధినేత జగన్ స్వయంగా మాట్లాడకుండా మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ కుమార్ ద్వారా అభిప్రాయం చెప్పించారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఇది మాదిగ సామాజిక వర్గాన్ని కించపరిచేలా ఉందని, పార్టీలో మాలల ఆధిపత్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారనే భావన కలుగుతోందని ఆయన ఆరోపించారు. చంద్రబాబు నాయుడు 1996 నుంచి ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నారని, ఈ విషయంలో ఆయన ఎప్పుడూ వెనక్కి తగ్గలేదని మందకృష్ణ గుర్తు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా రావడానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అఫిడవిట్ కారణమని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాదిగల విశ్వరూప మహాసభకు వచ్చి వర్గీకరణకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇవ్వడం వల్లే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ ప్రధాని నరేంద్ర మోదీ, హోం శాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, వెంకయ్య నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీలో మాదిగలకు ప్రాధాన్యత లేకుండా పోతోందని, మాలల కోసమే పనిచేసే వారికి పెద్దపీట వేస్తున్నారని మందకృష్ణ ఆరోపించారు. కందుకూరులో వర్గీకరణను వ్యతిరేకించే సభలో పాల్గొన్న వ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వడం దీనికి నిదర్శనమని ఆయన అన్నారు. వైసీపీలో ఉన్న మాదిగలు ఎక్కడున్నా వర్గీకరణను కోరుకుంటారని, సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాత సంబరాలు చేసుకుంటుంటే, వైసీపీలోని మాదిగలు మాత్రం స్తబ్దతగా ఉన్నారని ఆయన విమర్శించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా జగన్మోహన్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా తీర్మానం చేయాలని మందకృష్ణ డిమాండ్ చేశారు. గతంలో ఎంపీగా ఉన్నప్పుడు వర్గీకరణ జరగాలని ప్రధానికి లేఖ రాసిన జగన్, ఇప్పుడు ఎందుకు వెనక్కి తగ్గుతున్నారని ఆయన ప్రశ్నించారు. నిండు సభలో చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ చేసి దళితుల మధ్య చిచ్చు పెట్టారని జగన్ ఆరోపించడం ఆయన గత వైఖరికి విరుద్ధమని మందకృష్ణ అన్నారు. సుప్రీంకోర్టులో సీనియర్ లాయర్‌ను పెట్టమని కోరితే జగన్ పట్టించుకోలేదని మందకృష్ణ విమర్శించారు. 1996లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాదిగల ఆత్మగౌరవ సభకు వచ్చి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ఈ అంశంపై మరింత లోతైన చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

# నదిని తలపిస్తున్న ఫత్తేపూర్ బ్రిడ్జి





- కొద్దిపాటి వర్షా నికే నీరు మొత్తం రోడ్డుపైన జామ్.
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు.
- నరకం చూస్తున్నామంటున్న ద్విచక్ర వాహనదారులు.
- అధికారులు స్పందించి రహదారి పైన నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు చేపట్టాలి.

**శంకర్ పల్లి మార్చి 22(ప్రజాక్షేత్రం):** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని ఫతేపూర్ బ్రిడ్జి కింద రహదారి మొత్తం నదిని తలపిస్తుంది అంటూ వాహన దారులు, స్థానికులు మండిపడుతున్నారు. కొద్దిపాటి వర్షానికి మీరు మొత్తం రోడ్డుపైన నిల్వ ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. వివరాలు.. శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న ఫతేపూర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద రోడ్డు కొద్దిపాటి వర్షానికే నీరు మొత్తం ఎటు వెళ్లలేక బ్రిడ్జి కిందనే నిల్వ ఉండడంతో, ఎక్కడ గుంతలో రాళ్లు ఉన్నాయో తెలియక వాహనదారులు వాహనాలను తోలాలంటే జంకుతున్నారు. ఇప్పుడే ఈ విధంగా ఉంటే వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు పైన నీరు నిల్వ తగు చర్యలు చేపట్టి, వాహనదారులకు, స్థానికులకు విముక్తి కలిగించాలని అధికారులను వేడుకుంటున్నారు.

### ప్రభుత్వాలు మారినా తప్పని వాహనదారుల తిప్పలు

**శంకర్ పల్లి నుండి జిల్లాలకు వెళ్ళే ప్రధాన రహదారి మొత్తం నీటితో మునిగి పోయి వాహనదారులకు తప్పని తిప్పలు రోజులు గడుస్తున్నా అధికారులు పాలకులకు ఈ సమస్య కనిపించదా కనీసం చర్యలు కూడా లేవు ఇకనైనా అధికారు స్పందించాలి కోరకు.**



**కాడిగల్ల ప్రవీణ్ కుమార్**

**ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు**

# శభాష్ మోకిల పోలీస్

**-మోకిల ఇన్స్పెక్టర్ వీరబాబుకు సత్కారం**

**శంకర్ పల్లి మార్చి 22(ప్రజాక్షేత్రం):** శంకర్ పల్లి మండల పరిధిలోని మోకిల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వీరబాబు ప్రతిభకు సత్కారం లభించింది. మోకిల స్టేషన్ పరిధిలో జరిగిన ఓ మర్డర్ కేసును వీరబాబు సమర్థంగా ఛేదించడంతో నిందితుడికి జీవితఖైదు శిక్ష పడేలా చేశారు. ఈ కేసులో కీలకపాత్ర పోషించిన వీరబాబు సేవలను గుర్తించిన సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఆయనను ప్రత్యేకంగా సత్కరించారు. అవినాష్ మహంతి చేతుల మీదుగా రివార్డ్ అందుకున్న వీరబాబు మాట్లాడుతూ, నా కృషిని గుర్తించి రివార్డ్ ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది. ఇది నాకు మరింత బాధ్యతను గుర్తు చేస్తోంది అని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖలోని ఇతర అధికారులు, సిబ్బంది వీరబాబుకు అభినందనలు తెలియజేశారు.




# భగవద్గీత పారాయణం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.

**మంథని,మార్చి23(ప్రజాక్షేత్రం):** పెద్దపల్లి జిల్లా మంథనిలోని శివకిరణ్ గార్డెన్ లో సామూహిక భగవద్గీత పారాయణం కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన స్వామీజీలను ఘనంగా సత్కరించారు. భగవద్గీతలోని మూడు అధ్యాయాలు భక్తులు పారాయణం చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొని భగవద్గీత విశిష్టత గురించి వివారించారు.తనను కూడా మంథని లో భగవద్గీత పారాయణం గత కొన్ని సంవత్సరాలుగా చేస్తూ చాలామందితో చేపిస్తున్న పార్వతీ టీచర్ రోజు ఒక భగవద్గీత శ్లోకాన్ని పాటించాలని సూచించారని తప్పకుండా సమయం చూసుకొని భగవద్గీత శ్లోకాన్ని పటిస్తానని తెలిపారు.సామూహిక భగవద్గీత పారాయణం 5000 మందితో నిర్వహించిన సనాతన ధర్మ ప్రచార సమితికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ లభించడంతో మంత్రి శ్రీధర్ బాబు జ్ఞాపిక,ప్రశంసా పత్రాన్ని సనాతన ధర్మ ప్రచార కమిటీ సభ్యులకు అందజేశారు.మంథనిలో క్రమం తప్పకుండా 665 రోజుల నుండి భగవద్గీత పారాయణం చేస్తున్నా వారిని శాలువాలతో సన్మానించి మెమెంటోలు అందజేశారు.



# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి..

**చివ్వేంల,మార్చి 23(ప్రజాక్షేత్రం):** రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బీ బీ గూడెం శివారులో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూరు (ఎస్) మండలం కోట పహాడ్ గ్రామంలో పండుగకు హాజరై హైదరాబాద్ వెళ్లుచుండగా బీబీగూడెం గ్రామ శివారులో గల విజేత పైపుల కంపెనీ ముందు ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సు కారు ఢీ కొట్టుకోవడంతో తొర్రూరు మండలం కాంటెయ్యపాలెంకి చెందిన గడ్డం రవీందర్ (34) అతని భార్య రేణుక (28), వారి కూతురు రిషిత(8) అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కారులో మొత్తం ఏడుగురు ఉన్నట్టు సమాచారం నలుగురు పిల్లల పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం సూర్యాపేట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలుస్తుంది. మృతుడు రవీందర్ హైదరాబాద్ లో నివాసం ఉంటూ కార్ డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్నాడని తెలిపారు.





# జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం

**మందుల స్టోర్ రూమ్ లో చెలరేగిన మంటలు**

**ఆందోల్ మార్చి 22(ప్రజాక్షేత్రం):** సంగారెడ్డి జిల్లా జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. శనివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఆసుపత్రి ప్రాంగణంలోని మందుల స్టోరీ కి రూమ్ లో షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చేరేగాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఫైర్ సిబ్బంది ఘటనస్థలికి చేరుకొని మంటలు ఆర్పి ప్రయత్నం చేశారు. దహనంలో పంపించిన మంటలలో స్టోర్ చేసిన మందులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. భారీగా నష్టం సంభవించింది. ఆసుపత్రిలోని రోగుల గదులకు కొంచెం దూరంగా ఈ స్టోర్ ఉండడంతో రోగులకు పెను ప్రమాదం తప్పింది.



# సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో చండూరు మండల కేంద్రంలో భగత్ సింగ్, రాజు గురు,సుక్కదేవు ల 94వ వర్ధంతి కార్యక్రమం

**చండూరు,మార్చి 23(ప్రజాక్షేత్రం):** షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ల 94 వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంల జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ మాట్లాడుతూ నేటి యువత భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవుల ని దేశం కోసం ప్రాణ త్యాగానికైనా వెనకాడని వీరుల చరిత్రని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు నేటి సమాజంలో స్వేచ్ఛా స్వాతంత్రం ని పాలకవర్గం మతం వైపు కులం వైపు నడిపిస్తూ స్వేచ్ఛగా మాట్లాడితే దేశ ద్రోహులని ముద్ర వేస్తూ కేసులు పెడుతూ జైల్లో పెడుతున్నారు ఎదిరించాలి నేటి యువతరం అని అన్నారు మతోన్మాద రాజకీయాలు చేస్తూ మనిషిని మనిషిగా ప్రేమించకుండా మతం వైపు కులం వైపు నడిపిస్తున్న కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. భగత్ సింగ్ కేవలం స్వాతంత్ర ఉద్యమంలోనే స్వేచ్ఛ స్వతంత్రం కాకుండా కుల మత లకు అతీతంగా మూఢత్వాలకు వ్యతిరేకంగా మనిషిని మనిషి సమానత్వం గౌరవం దక్కినప్పుడే నిజమైన స్వాతంత్రం అని అన్నాడు భగత్ సింగ్ అన్నాడు.కానీ నేడు భావితరం భవిష్యత్తుని డ్రగ్స్ మత్తు పదార్థాల వైపు మళ్లిస్తూ ఆలోచన జ్ఞానాన్ని నశింప చేస్తూ కేవలం మతం వైపు రాజకీయాలు నేటి పాలకవర్గాలు వాటిని ఎండగట్టాలని ఆయన మండిపడ్డారు మరో ఆత్మగౌరవం పోరాటం చేయాల్సి ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎం. వెంకటేశం,చిట్టిమల్ల లింగయ్య, కంచర్ల అంజయ్య, ఈరటి వెంకటయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కత్తుల సైదులు,స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# నూతన హార్వెస్టర్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్.

**మంథని,మార్చి23(ప్రజాక్షేత్రం):** కరీంనగర్ పట్టణంలోని ఏసీ షో రూమ్ లో మహాముత్తారం మండల సింగిల్ విండో వైస్ చైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డి కి చెందిన ఏసీ కంపెనీ నూతన చైన్ ట్రాక్ హార్వెస్టర్ ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రారంభించారు.అనంతరం స్వీట్లు పంచి అనిల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.



# పోచమ్మ బోనాలలో పాల్గొన్న గొట్టిముక్కుల సురేష్ రెడ్డి.

**పెద్దపల్లి,మార్చి23(ప్రజాక్షేత్రం):**

పెద్దపల్లి జిల్లా,జూలపల్లి మండల పరిధిలోని వడుకపూర్ గ్రామంలో శాలివాహన కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు నిర్వహించగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి,సీనియర్ నాయకుడు అమరగాని ప్రదీప్ కుమార్ లు హాజరయ్యారు.ప్రత్యేక పూజలు నిర్వహించిన గొట్టిముక్కుల సురేష్ రెడ్డి బోనం ఎత్తుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించారు.ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం అధ్యక్షుడు అరికోళ్ల మల్లేశం,కోరేపు సంపత్,ఓదెలు,అరికోళ్ల కొమురయ్య,శనిగరపు రాజు,కుమ్మరి సంఘం సభ్యులు బీజేపీ నాయకుడు కొల్లూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఆదరణ సేవ ఫౌండేషన్ ప్లేట్లు గ్లాసులు వితరణ

**ఖమ్మం,మార్చి 23 (ప్రజాక్షేత్రం):** మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో కీర్తిశేషులు తొండపు గోపాల రావు జ్ఞాపకార్థం సందర్భంగా ఆడుసుమిల్లి లక్ష్మి వల్లభనేని రామ సహకారంతో వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి పండ్లు ప్లేట్లు గ్లాసులు అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి లక్ష్మి రామ కి ప్రత్యేక ధన్యవాదాలు గోపాల రావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.



# ఒక్క వానకే చెరువును తలపిస్తున్న ఫ్లైఓవర్ వంతెన..

**శంకర్ పల్లి మార్చి 22(ప్రజాక్షేత్రం):**

చిన్నపాటి వర్షం కురిసినందుకే ఫతేపూర్ ఫ్లైఓవర్ వంతెన కింద చెరువును తలపిస్తూ రాకపోకలు నిలిచిపోయాయి. ఇది ఎక్కడో కాదండోయ్ రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని ఫతేపూర్ ఫ్లైఓవర్ వంతెన కింద శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి నీరు చేరి చెరువును తలపిస్తోంది. ఫతేపూర్ గ్రామ శివారులోని ఓ సిమెంట్ కంపెనీ వారి వాహనాలు ఫ్లైఓవర్ వంతెన కింది నుంచి వెళ్లడానికి ఇబ్బంది అవుతుందని వారి విజ్ఞప్తి మేరకు హైదరాబాద్ రోడ్లు భవనాల శాఖ అధికారులు వంతెన కింద గుంత తవ్వి సిమెంట్ రోడ్డు వేసి వాహనాలు వెళ్లేందుకు రోడ్డు మార్గాన్ని చేశారు. కానీ చుట్టుపక్కల నుంచి వచ్చే వర్షపు నీరు మురుగు కాలువల నీరు ముందుకు వెళ్లే మార్గం ఏర్పాటు చేయడంలో అటు హైదరాబాద్ రోడ్లు భవనాల శాఖ అధికారులు ఇటు మున్సిపల్ అధికారులు ఎవరికి వారే యమునా తీరే అనే విధంగా వ్యవహరించడంతో ప్రతి సంవత్సరం వర్షాకాలంలోనూ అకాల వర్షాలు కురిసిన సమయంలోను ఇదే పరిస్థితి కనిపిస్తోంది. గత మూడు సంవత్సరాల నుంచి ప్రతి వర్షాకాలంలోనూ ఇదే





పరిస్థితి నెల కొన్నప్పటికీ శాశ్వత పరిష్కారం చూపించడంలో అటు ప్రజాప్రతినిధులు గాని ఇటు సంబంధిత అధికారులు గానీ పట్టించుకోవడం లేదు. ఫ్లై ఓవర్ కింద నిలబడే వర్షపు నీరు ముందుకు వెళ్లేందుకు మార్గం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నప్పటికీ వారి రోదన అరణ్య రోదనగానే మిగిలిపోయింది.

**స్థానిక ఎమ్మెల్యే స్పందించాలి..**

చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు పరిధిలో పత్తేపురం ఫ్లైఓవర్ వంతెన కింద వర్షం కురిసిన సమయంలో నీరు నిలబడి రాకపోకలు నిలిచిపోయాయి. శంకర్ పల్లి నుంచి వికారాబాద్ వెళ్లే రోడ్డు చేవెళ్ల వెళ్లే రహదారులకు ఈ వర్షపు నీరు తో తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయి. మహాలింగాపురం లక్ష్మారెడ్డి గూడెం గాజుల గూడెం మైతాబ్ ఖాన్ గూడ మోమిన్ పెట్, మోర్ పల్లి, చందిప్ప, రామంతపూర్, ఎలవర్తి, కొజ్జా గూడా, ఈర్లపల్లి టంగుటూరు ఎన్కెపల్లి, కమ్మేట తదితర గ్రామాలకు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతినిత్యం ఈ వంతెన కింద నుంచి స్థానిక చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెళ్తుంటారు. కానీ సమస్యను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారు. గతంలో ఓ పర్యాయం పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డికి ఫతేపూర్ గ్రామస్తులు సమస్యను వివరించగా రైల్వే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినప్పటికీ నెరవేరలేదు.

**పదో తరగతి విద్యార్థుల ఇబ్బందులు..**

శనివారం ఉదయం 10 వ తరగతి పరీక్షలు రాసేందుకు వివిధ గ్రామాల నుంచి శంకర్ పల్లి లోని పరీక్ష కేంద్రాలకు వచ్చే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మహాలింగాపురం, గాజుల గూడా, లక్ష్మారెడ్డి గూడ, ఫతేపూర్ చందిప్ప ఆలం కాని గూడా, రావులపల్లి కలాన్, చెన్నారెడ్డి గూడ ఎలవర్తి కొజ్జా గూడ, రామంతపూర్, టంగుటూరు తదితర గ్రామాల నుంచి పదో తరగతి పరీక్షల కోసం వచ్చే విద్యార్థులు ఈ వర్షపు నీటి నుంచి దాటేందుకు ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

## ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను కలిసిన మాల మహానాడు నాయకులు

**వలిగొండ,మార్చి 23(ప్రజాక్షేత్రం):**ఇటీవల ఎన్నికైన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను ఆదివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మాల మహానాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగ్ రావు,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి,సీనియర్ నాయకులు రాపోలు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నాగరిగారి ప్రీతం జన్మదిన వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా వైస్ చైర్మన్ గురుపాటి గణేష్**

**చండూరు,మార్చి 23(ప్రజాక్షేత్రం):**ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటూ జన్మదిన వేడుకలు వారి నివాస గృహంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా వైస్ చైర్మన్ కురుపాటి గణేష్ వారికి శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇరిగి శంకర్ ఎస్సీ సెల్ చండూర్ పట్టణ అధ్యక్షుడు, ఇరిగి మల్లేష్,వర్కాల యాదయ్య,ఇరిగి ప్రశాంత్, ఇరిగి శీను తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ కేటీఆర్ పర్యటనలో అపశృతి.

**కరీంనగర్,మార్చి23(ప్రజాక్షేత్రం):**కరీంనగర్ లో ఆదివారం బీఆర్ఎస్ నేత కేటీఆర్ సభలో అపశృతి చోటు చేసుకుంది.సభ ప్రారంభానికి ముందు బీఆర్ఎస్ నేతలు ర్యాలీ నిర్వహించారు.ఆ ర్యాలీలో కరీంనగర్ లోని కోతి రాంపూర్ కు చెందిన శ్రీకాంత్ అనే యువకుడు బుల్లెట్ వాహనంతో ర్యాలీలో బీభత్సం సృష్టించాడు.బుల్లెట్ బైకును రేస్ చేస్తూ జనం పైకి దూసుకెళ్లాడు.ఈ ఘటనలో అక్కడే విధులు నిర్వహిస్తున్న పద్మజా అనే కానిస్టేబుల్ పైకి ఎక్కించాడు.దీంతో కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడటంతో పాటు ఆమె కాలు విరిగింది.దీంతో అక్కడే ఉన్న పోలీసు సిబ్బంది శ్రీకాంత్ ను పట్టుకుని బుల్లెట్ బైక్ ను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.ప్రమాదంలో గాయపడ్డ కానిస్టేబుల్ పద్మజను నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.



## సి. సి రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చేగూరి మల్లేశం**

**వలిగొండ,మార్చి 23(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని టేకులసోమారం గ్రామంలో ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు 10 లక్షలు రూపాయల అంచనా వ్యయంతో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామ మాజీ,తాజా సర్పంచ్ చేగూరి బిక్షపతి,ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో సీ.సి రోడ్డు శంకుస్థాపన చేశారు.అనంతరం చేగూరి మల్లేషన్న యువసేన ఏర్పాటు చేసిన చలివేంద్రం ముఖ్య అతిథిగా వచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చేగూరి మల్లేశం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో చేగూరి మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా అందిస్తున్నారు. ప్రతిపక్ష నాయకులు మహిళలకు 2500 మరియు చదువుకునే యువతులకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారని పదేపదే మాట్లాడుతున్నారు. దీనికి ఒకటే సమాధానం బీసీ కులగణన త్వరలో పూర్తి స్పష్టత వస్తుంది ఆ తర్వాతనే ఒక్కఒక్కటిగా ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరుతాయని అన్నారు.అదే విధంగా మండుతున్న ఎండల్లో రాకపోకలు సాగించే వాహన చోదకుల దాహార్తి తీర్చేందుకు గ్రామంలో చాలివేంద్రం ఏర్పాటు చేశాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరగొని నర్సింహ్మా,మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్,నరగొని రాములు,పెద్దులు, యాదయ్య,అజయ్,పరమేష్, బొల్లారం మల్లేష్,ఏసూరి మల్లేశం,గోరిగే వెంకటేష్ , నరగొని రాజు,పడమటి గణేష్ రెడ్డి,మురళి,సురేష్, మహేష్,బాలక్రిష్ణ,వినయ్, జక్క సాయి,ప్రసాద్,బన్నీ, సాయి చరణ్,గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మల్లేషన్న టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## సిపిఎం నాయకులు ఆధ్వర్యంలో నాంపల్లి మండల కేంద్రంలో భగత్ సింగ్,రాజు గురు,సుక్కదేవుల 94వ వర్ధంతి కార్యక్రమం నిర్వహణ

**నాంపల్లి చంద్రమౌళి సిపిఎం మండల కార్యదర్శి**

**నాంపల్లి,మార్చి 23(ప్రజాక్షేత్రం):**షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ల 94 వ వర్ధంతి ఆదివారం నాడు నాంపల్లి మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంల జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ నేటి యువత భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులని దేశం కోసం ప్రాణ త్యాగానికైనా వెనకాడని వీరుల చరిత్రని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.నేటి సమాజంలో స్వేచ్ఛా స్వాతంత్రం ని పాలకవర్గం మతం వైపు కులం వైపు నడిపిస్తూ స్వేచ్ఛగా మాట్లాడితే దేశ ద్రోహులని ముద్ర వేస్తూ కేసులు పెడుతూ జైల్లో పెడుతున్నారు. ఎదిరించాలి నేటి యువతరం అని అన్నారు మతోన్మాద రాజకీయాలు చేస్తూ మనిషిని మనిషిగా ప్రేమించకుండా మతం వైపు కులం వైపు నడిపిస్తున్న కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు భగత్ సింగ్ కేవలం స్వాతంత్ర ఉద్యమంలోనే స్వేచ్ఛ స్వతంత్రం కాకుండా కుల మత లకు అతీతంగా మూఢత్వాలకు వ్యతిరేకంగా మనిషిని మనిషి సమానత్వం గౌరవం దక్కినప్పుడే నిజమైన స్వాతంత్రం అని అన్నాడు భగత్ సింగ్ అన్నాడు కానీ నేడు భావితరం భవిష్యత్తుని డ్రగ్స్ మత్తు పదార్థాల వైపు మళ్లిస్తూ ఆలోచన జ్ఞానాన్ని నశింప చేస్తూ కేవలం మతం వైపు రాజకీయాలు నేటి పాలకవర్గాలు వాటిని ఎండగట్టాలని ఆయన మండిపడ్డారు మరో ఆత్మగౌరవం పోరాటం చేయాల్సి ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం,ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ , నాయకులు గాదపాక మధు పెరుమాండ్ల,రాజు,కృష్ణయ్య, పాండు యాదగిరి,భాస్కర్ సైదులు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీరామనవమి మరియు పట్టాభిషేక మహోత్సవములు 2025 అంశంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి

- **నవమికి సీఎం రాక**
- **అంచనాకు మించి భక్తులు వేడుకలకు హాజరయ్యే అవకాశం**

**ఖమ్మం,మార్చి 23 (ప్రజాక్షేత్రం):**ఏప్రిల్ 7వ తేదీన జరిగే శ్రీ రామనవమి మహోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని ,ఈసారి అంచనాకు మించి భక్తులు కూడా ఎక్కువగా హాజరయ్యే అవకాశం ఉందని కావున ఎవరికీ అసౌకర్యం కలగకుండా భారీ ఏర్పాట్లు చేయాలని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నవమి ఏర్పాట్ల పై మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్,జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్,ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఆర్ అండ్ బి, విద్యుత్,ఆర్ డబ్ల్యూ ఎస్, శానిటేషన్,హెల్త్,రవాణా,ఫైర్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులను నవమికి జరుగుతున్న ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అంతకు ముందు నవమి వేడుకలకు సిద్దమవుతున్న మిథిలా స్టేడియాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్,అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... శ్రీరామనవమి,పట్టాభిషేకానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ అన్ని జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి అధికంగా ఉన్నందున మంచినీటి కేంద్రాలు,మజ్జిగ పంపిణీ కేంద్రాలను అధికంగా ఏర్పాటు చేయాలన్నారు. స్నానఘట్టాలను,ఆలయ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర స్థాయి అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే అతిథులందరికీ కావాల్సిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వీలైనన్ని ఎక్కువగా ప్రాథమిక చికిత్సా కేంద్రాలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. కల్యాణం అనంతరం స్వామి వార్ల దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా దర్శన భాగ్యం కల్పించాలని తెలిపారు. ట్రాఫిక్ కు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.అగ్ని ప్రమాదం జరగకుండా ముందుగానే ఫైర్ ఇంజన్లు అందుబాటులో ఉంచుకుని నవమి ఉత్సవాలను అట్టహాసంగా జరపాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్థానిక ఆర్డీవో దామోదర్ , వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ చట్టాన్ని అమలు చేయాలి ఏఐవైఎఫ్

**వలిగొండ,మార్చి 23(ప్రజాక్షేత్రం):**వలిగొండమండలకేంద్రంలోఏఐవైఎఫ్ఆధ్వర్యంలో భగత్ సింగ్,రాజు గురు,సుఖ్ దేవుల 94 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్ మాట్లాడుతూ పరాయి పాలకులను దేశం నుండి తరిమికొట్టే మహోన్నతమైన పోరాటంలో పాల్గొనడంతో పాటు దేశ యువకులందరికి ఎంతో స్ఫూర్తిదాయకముని అన్నారు. భగత్ సింగ్, రాజు గురు,సుఖ్ దేవ్ లు తమ చిన్న వయసులలోనే ఉరికంబాన్ని ముద్దాడి ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు.వారి త్యాగాలు ఎంతో గొప్ప వని అన్నారు.ఇప్పుడున్న పరిస్థితులలో అంతటి త్యాగాలు అవసరం లేకున్న , కనీసం తమ హక్కుల కోసమై గలవేత్తవలసిన యువత ఈ దేశంలో యువత పెడదారిన పడుతుందని మద్యం మత్తు డ్రగ్స్, బెట్టింగులకు పాల్పడుతూ చెడు వ్యసనాలకు అలవాటై యువత చిన్న భిన్నం కావలసిన పరిస్థితి ఈ దేశంలో ఏర్పడ్డది.వీటి అన్నింటికీ కారణం యువతకు ఉపాధి లేకపోవడం అందుకే భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను పార్లమెంట్లో చట్టం చేసి యువతకు ఉపాధి మార్గాలు వేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్,సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య,కనక బోయిన ఆంజనేయులు,సుదగాని మచ్చ గిరి,నలబాల సోమేశ్, నవీన్,పూదూరి నరేష్,బైకాని మల్లేష్,దుంప సంపత్ తదితరులు పాల్గొన్నారు.




## రాజీవ్ యువ వికాసం పథకానికి రేషన్ కార్డ్ నిబంధన తొలగించాలి.

**ముత్తారం మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి.**

**ముత్తారం,మార్చి23(ప్రజాక్షేత్రం):** రాజీవ్ యువ వికాసం పథకానికి రేషన్ కార్డు నిబంధన తొలగించాలని ముత్తారం మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి ప్రభుత్వానికి సూచించారు. రాజీవ్ యువ వికాస్ పథకానికి రేషన్ కార్డు ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే.అయితే కొత్త రేషన్ కార్డు కొరకు ముత్తారం మండల వ్యాప్తంగా కొత్తగా పెళ్ళైన వారు నూతన కుటుంబాలు అప్లై చేసుకున్నారు.నూతన రేషన్ కార్డులను ప్రభుత్వం ఇప్పటి వరకు ఇవ్వలేదు.దీంతో రేషన్ కార్డు లేని కుటుంబాలు రాజీవ్ యువ వికాసం పథకానికి దూరమవుతున్నారని చంద్రమౌళి తెలిపాడు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం కొత్త రేషన్ కార్డు లో పేరు ఎక్కించాలంటే పాత రేషన్ కార్డులో పేరు డిలీట్ చేయాలని అధికారులు చెప్పడంతో ముత్తారం ఎమ్మార్వో ఆఫీస్ నందు డిలీట్ చేసుకోవడం జరిగింది.కానీ ఇప్పుడు కొత్త రేషన్ కార్డు లేదు. పాత రేషన్ కార్డులో పేరు లేదు.కానీ ప్రభుత్వం



పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి రేషన్ కార్డు జతచేయాలని ఉంది.దిక్కుతోచని స్థితిలో నూతన కుటుంబాలు ఉన్నాయని,వెంటనే రాజీవ్ యువ వికాసం పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు.

# మంథని పశు వైద్యశాలపై దృష్టి పెట్టని ప్రభుత్వం.

- డాక్టర్ రారు అటెండర్ అసలే ఉండరు.
- తనిఖీలు లేకనే తాళం వేసి ఉంచుతున్నారు.
- డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెంకల సురేష్.

**మంథని,పెద్దపల్లి,మార్చి 23(ప్రజాక్షేత్రం):**పెద్దపల్లి జిల్లా మంథని పట్టణ కేంద్రంలోని ప్రాంతీయ పశు వైద్యశాలలో డాక్టర్ లేక ఇతర సిబ్బంది మరియు అటెండర్ లేక రైతులు,పశు యజమానులు వెనతిరిగి పోతున్నారు.రైతులు,గొల్ల కురుమలు ఆర్థికంగా ఎదగడానికి గొర్రెలు,బర్రెలు సబ్సిడీ మీద అందజేస్తున్న సర్కార్ పశువుల ఆసుపత్రులపై మాత్రం దృష్టి పెట్టడం లేదు.చాలా ఆసుపత్రుల్లో మందుల కొరత ఉంది.హాస్పిటల్లకు జీవాలను తీసుకెళ్తే డాక్టర్లు మందులు రాసి బయట కొనుక్కోమంటుండడంతో పశువుల యజమానులు,రైతులు ఇబ్బందులు పడుతున్నారు.పెద్దపల్లి,గోదావరిఖని,మంథనిలో ఏరియా వెటర్నరీ ఆసుపత్రులు ఉండగా ప్రతి కేంద్రానికి ఒక వైద్యాధికారి బాధ్యతలు నిర్వహిస్తున్నాడు.కొన్ని వెటర్నరీ ఆసుపత్రులకు ఇంచార్జ్ డాక్టర్లు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రతి కేంద్రానికి ఒక వైద్యాధికారి ఉన్నప్పటికీని ఇంటర్నల్ ఏరియాలకు,తండాలకు సరైన పశువైద్యం అందడం లేదు.మొబైల్ పశువైద్యం ఎక్కడ కనబడడం లేదు.అటెండర్ ఉన్నప్పటికీని ఆసుపత్రిని ఊడ్చడం చేయకపోవడం వలన ఆసుపత్రి ఆవరణలో చెత్తాచెదారం పేరుకుపోయి ఆసుపత్రి భవనం కూడా శిథిలావస్తకు చేరింది.ఆవులకు,బర్రెలకు,మేకలకు,గొర్రెలకు,పెంపుడు కుక్కలకు ఏదైనా సమస్య వచ్చి వెటర్నరీ ఆసుపత్రికి తీసుకువెళ్తే అక్కడ మందులు ఉండడం లేదు.డాక్టర్ లేని సమయంలో హాస్పటల్ కాంపౌండరే వెటర్నరీ అసిస్టెంట్ అంటూ వైద్యం చేస్తున్నారు.మంథని పరిధిలో జీవాలు ఎక్కువయ్యాయి ఆస్పత్రి సరిగా తెరవక తెరిచిన డాక్టర్ లేకపోవడంతో కాంపౌండరే వైద్యం చేస్తున్నారని పశువులకు ఏదైనా పెద్ద రోగం వస్తే బాగు చేసే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.కావున సంబంధిత అధికారులు మంథని ప్రాంతీయ పశువైద్యశాల పనిచేసే సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి పనిచేయని సిబ్బంది పైన కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.




# వడగండ్ల వానతో నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దు: పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.

- రైతన్నలకు అండగా ప్రభుత్వం ఉంటుంది.
- వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం.

**పెద్దపల్లి,మార్చి23(ప్రజాక్షేత్రం):**ఎలిగేడు మండల పరిధిలోని ధూళికట్ట గ్రామంలో,జూలపల్లి మండల పరిధిలోని కొనరావుపేట,జూలపల్లి గ్రామాలల్లో,పెద్దపల్లి మండల పరిధిలోని చీకురాయి,బొజన్నపేట,హనుమంతునిపేట గ్రామాల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పర్యటించి ఆకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను అధికారులతో స్థానిక నాయకులతో,రైతులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ అకాల వర్షం ద్వారా పెద్దపల్లి నియోజకవర్గంలోని జూలపల్లి మండలంలోని కోనరావుపేట,జూలపల్లి గ్రామాలల్లో,ఎలిగేడు మండలంలోని దూళికట్ట గ్రామంలో మరియు పెద్దపల్లి మండలంలోని బోజన్నపేట,చీకురాయి,హనుమంతునిపేట గ్రామాల రైతుల వరి,మొక్కజొన్న పంటకు నష్టం జరిగిందని తక్షణమే నష్టపోయిన రైతుల పంట పొలాలతో పాటు మొక్కజొన్నను అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తో పాటు వ్యవసాయ శాఖ కమిషనర్ రామకృష్ణా రావు,జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తామన్నారు.గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న వారు రైతులు ఎప్పుడు నష్టపోయిన పట్టించుకున్న పాపాన పోలేదని ప్రస్తుతం తాము రైతుల పక్షాన నిలబడి వారిని నష్టపోకుండా కృషి చేస్తున్నామన్నారు. అలాగే రైతులందరికి చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రతి రైతు గుంట భూమి కూడా ఎండిపోకుండా నీరు అందించేందుకు తాను కృషి చేస్తానని ఎట్టి పరిస్థితిలో రైతులు తూములు కాలువ గట్లను ధ్వంసం చేసి నీరును వృధా చేయవద్దని అలా చేస్తే క్రిమినల్ కేసులు నమోదవుతాయని, తప్పకుండా ప్రతి రైతుకు నీరును అందించేందుకు సహకరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు,వ్యవసాయ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి...

**ఎస్ ఎఫ్ ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, హన్మకొండ శ్రీధర్.**

**నర్సంపేట,మార్చి 23(ప్రజా క్షేత్రం):**భగత్ సింగ్ 94 వ వర్ధంతిని పురస్కరించుకొని మాజీ ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలిలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. తదనంతరం హనుమకొండ కాలోజీ కళాక్షేత్రంలో జరుగుతున్న (19702025) పనిచేసిన పూర్వ విద్యార్థి నాయకుల సమ్మేళనానికి తరలి వెళ్లడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేసి దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ఉరి కంభం ఎక్కారని వారిని స్ఫూర్తిగా తీసుకొని భారతదేశంలో 1970వ సంవత్సరంలో అధ్యయనం పోరాటం, స్వాతంత్రం ప్రజాస్వామ్యం,సోషలిజం లక్ష్యాలతో ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించి అనేక విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించడమే కాకుండా సమాజం పట్ల బాధ్యతగా ఉన్న నాయకులను పౌరులను ఎస్ఎఫ్ఐ తయారు చేసిందని అన్నారు.నేటి యువతరం విద్యార్థులు భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు కోరబోయిన కుమారస్వామి, శ్రీనివాస్ రెడ్డి,అక్కపెల్లి సుధాకర్,ఇస్లావత్ నెహ్రూ, వంగ రమేష్, తాళ్ల సునీల్, పడిదం రాజేందర్,బానోత్ లక్ష్మణ్ నాయక్,బానోత్ వీరన్న పాలడుగుల కుమారస్వామి, రమేష్,కందికట్ల వీరేష్, నరేష్,మధుకర్,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రేమ,వినోదం రెండు కలిపితే అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి చిత్రం :హీరో ప్రదీప్ మాచిరాజు

- విశాఖలో సందడి చేసిన అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి చిత్రబృందం
- బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయడం నేరమే అటువంటి వాటిని ఎవరూ ప్రమోట్ చేయకూడదు-హీరో ప్రదీప్




**విశాఖపట్నం,మార్చి 23(ప్రజాక్షేత్రం):**యాంకర్ గా తెలుగు ప్రేక్షకుల్లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్, పాపులారిటీ తెచ్చుకున్న ప్రదీప్ మాచిరాజు హీరోగా నటిస్తోన్న చిత్రం 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' దీపికా కథానాయిక. దర్శక ద్వయం నితిన్, భరత్ దీనిని తెరకెక్కిస్తున్నారు. చిత్ర ప్రమోషన్ లో భాగంగా విశాఖలోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హీరో ప్రదీప్ మాట్లాడుతూ.. లవ్, ఫ్యామిలీ ఎంటర్టైనర్గా ఇది సిద్ధమవుతోందన్నారు. తాజాగా ఈ సినిమా నుంచి తొలి సాంగ్ విడుదలైంది. 'ఎవ్వడో ఈడి కొచ్చినాడు సూడు' అంటూ సాగే ఈ పాటను ఉదిత్ నారాయణ ఆలపించారని మనసుని హత్తుకునే ఈ మెలొడీకి శ్రీధర్ లిరిక్స్ అందించారన్నరు.ఈ పాటను నటుడు మహేశ్ బాబు విడుదల చేశారని అదే గొప్ప అచివమెంట్ గా భావిస్తున్నామని తెలిపారు.. వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉందని ఉందన్నారు. యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ను ఈ సినిమా ప్రతి ప్రేక్షకుడిని ఆకట్టుకుంటాయని వివరించారు.మాంక్స్ & మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈఎగ్జైటింగ్ఎంటర్టైనర్లో నిర్మితమైన ఈ చిత్రం తప్పక ప్రేక్షకుల మనసును గెలుచుకుంటుందన్నారు.. విశాఖలో పాటుగా అరకు పరిసర ప్రాంతాల్లో చిత్రీకరించామన్నారు .. ఆస్కార్అవార్డుగ్రహీతచంద్రబోస్రాసినసాహిత్యంఅద్భుతంగావుందని, సిద్ శ్రీరామ్ తన మెస్మరైజింగ్ వోకల్స్ తో ట్రాక్ ని నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళారన్నారు... ప్రదీప్ దీపికల కెమిస్ట్రీ, ఆన్స్క్రీన్ ప్రేమకథ అద్భుతంగా ప్రజెంట్ చేసిందన్నారు.తొలి చిత్రం లాగానే,అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి విడుదలకు ముందే మ్యూజికల్ హిట్ గా సంచలనాలు సృష్టిస్తుందన్నారు. విశాఖ లో ఏ సినిమా చిత్రీకరించిన అది తప్పక విజయం సాధిస్తుందని సెంటిమెంట్ ఉంది నా మొదటి సినిమా 30 రోజుల్లో ప్రేమించడం ఎలా చిత్రం కూడా విశాఖలో అధికశాతం చిత్రీకరించి హిట్టు కొట్టానని అదే సెంటిమెంట్తో 80% షూటింగ్ విశాఖలోని చిత్రీకరణ జరిగిందన్నారు.. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఊపేస్తున్న బెట్టింగ్ వ్యవహారం పై ప్రదీప్ మాట్లాడుతూ కచ్చితంగా బెట్టింగ్ యాప్ల ప్రమోషన్లు అందరూ వ్యతిరేకించాలని ఎవరో అటువంటి ప్రమోషన్ చేయకూడదు అన్నారు వాటిని ప్రమోట్ చేయడం ద్వారా ఎందరో జీవితాలు నాశనం అవుతున్నాయి అన్నారు.అనంతరం హీరోయిన్ దీపిక పిల్లి మాట్లాడుతూ సినిమాకి తన క్యారెక్టర్ ద్వారానే కదంతా నడుస్తుందని హీరో ప్రదీప్ తో నటించడం ఎంతగానో ఆనందంగా ఉందన్నారు ఢీ షోలో కలిసి పలు షో లు కలిసి పనిచేసాం అని ఇప్పుడు ఈ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు రావడం ఎంతగానో ఆనంద్ పడుతున్నానన్నారు కచ్చితంగా సినిమా బ్లాక్ బస్టర్ హిట్టు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఆమె.. అరకు ప్రాంతంలో సినిమా షూటింగ్లో స్థానికులు ఎంతో ప్రేమ అభిమానాలు ఇచ్చారన్నారు..విశాఖ అందమైన ప్రాంతం అన్నారు

కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం అని అందరూ మైత్రి మూవీ డిస్ట్రిబ్యూషన్ ఆధ్వర్యంలో . ఎప్రిల్ 11న అన్ని థియేటర్లో విడుదల కాలున్న అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి చిత్రాన్ని చూసి ఆదరించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు అండగా ఎల్లప్పుడూ అండగా ఉంటానుడా.కంచర్ల

**విశాఖ టిజెఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం, ఉగాదికి ప్రత్యేక ఆహ్వానం**

**విశాఖపట్నం,మార్చి 23(ప్రజాక్షేత్రం):**వర్కింగ్ జర్నలిస్టులకు ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని, వారికి ఏ విధమైన కష్టమొచ్చినా తనవంతు సహకారం అందిస్తానని కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్(కెడబ్ల్యూజెడబ్ల్యూఏ) జాతీఅధ్యక్షులు, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,విశాఖ విద్యాదాత, ప్రముఖ సంఘ సేవకులు డా.కంచర్ల అచ్యుతరావు భరోసా ఇచ్చారు.ఈ మేరకు కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో టిజెఎఫ్ బృందం డా.కంచర్లను ఘనంగా సత్కరించింది. ఉగాది సంబురాలకు రావాలని సాదరంగా ఆహ్వానించి.. ఆహ్వాన పత్రికను అందజేసింది.దానికి స్పందించిన ఆయన తాను టిజెఎఫ్ నిర్వహించే ఉగాది సంబురాలకు ఖచ్చితంగా వస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులిస్టుంతా తన కుటుంబమన్నారు.ఈ సందర్భంగా డా.కంచర్ల మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు విధినిర్వహణలో నిబద్ధత పాటించాలని..వాస్తవాలకు పెద్దపీట వేయాలని,అవినీతిపై అలుపెరగని పోరాటం చేయాలని అదే సమయంలో ఆధారాలను పాఠకులకు తెలియజేయాలని సూచించారు.నిత్యం ఉద్యోగ బాధ్యతలపై ద్విచక్రవాహనాలపై ప్రయాణాలు చేసే జర్నలిస్టులందరూ హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, ఎండవేడికి గురికాకుండా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఖచ్చితంగా జర్నలిస్టులందరూ యాక్సిడెంటల్ ఇన్స్యూరెన్స్ పాలసీలు తీసుకోవాలన్నారు. మనపైనే ఆధారపడే కుటుంబాలు ఉన్నాయనే విషయాన్ని ప్రతీ జర్నలిస్టూ గుర్తించుకోవాలన్నారు. టిజెఎఫ్ నిర్వహించే ఉగాది సంబురాలకు తనవంతు సహకారం ప్రతీఏటా మాదిరిగానే అందిస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిజెఎఫ్ అధ్యక్షులు ఈశ్వర్, ఉపాధ్యక్షులు జార్జిఫెర్నాండేస్, విశాఖ యూనిట్ ప్రతినిధి శ్రీనివాసరావు,నందకుమార్, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు సుధీర్,నాగు, అరుణ తదితరులు పాల్గొన్నారు.



# లింగపాలెం మండల జెడ్పిటిసి హరినాదరాజు వల్ల ప్రాణహాని ఉంది.

**సర్పంచ్ ఇనుగంటి రాజేష్ బాబు ఆరోపణ.**

**లింగపాలెం,ఏలూరు,మార్చి23(ప్రజాక్షేత్రం):** లింగపాలెం జెడ్పిటిసి హరినాధ రాజుతో ప్రాణహాని ఉందని ములగలంపాడు సర్పంచ్ ఇనుగంటి రాజేష్ బాబు ఆరోపించారు.ములగలంపాడు లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూములు పేరిట తనను మోసగించిన జెడ్పిటిసి పై డీజీపీకి ఫిర్యాదు చేయటం వెలుగులోకి రావడంతో తనపై కక్ష సాధించే ప్రయత్నాలు చేస్తున్నాడని పేర్కొన్నారు.జడ్పిటిసిపై తాను ఫిర్యాదు చేయటంతో ఈయన సతీమణి, కొత్తపల్లి ఎంపీటీసీ తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు.తాను అసైన్డ్ భూములు కాచేశానని, రంగాపురం సహకార సంఘ అధ్యక్షుడుగా పనిచేసిన సమయంలో అవినీతికి పాల్పడ్డానని ఆరోపణలు చేశారని దీనిపై తాను బహిరంగ విచారణకు సిద్ధమని తెలిపారు. తాను అవినీతి చేసినట్లు నిరూపిస్తే సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తానని అన్నారు. దళితులు పట్ల తాను ప్రేమానురాగాలతో ఉంటానని కులం పేరుతో జడ్పిటిసి బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని ఆరోపించారు.కులం పేరుతో విజయవాడలో ఒక వ్యక్తి వద్ద50లక్షలు కాల్ చేసాడని, పెదవేగి మండలంలోని ఒక వ్యక్తి వద్ద నుంచి డబ్బు కాజేసి బెదిరిస్తున్నాడని ఆరోపించారు. వీటికి సంబంధించిన వివరాలను పోలీసులకు అందచేశానని పోలీసుల దర్యాప్తులో ఉన్నందున కొన్ని వివరాలు బయటికి చెప్పలేనని,సమయం వచ్చినప్పుడు వీటన్నింటినీ బహిర్గతం చేస్తానని అన్నారు.తాను పుట్టికతోనే ఆర్థికంగా స్థితిమంతుడునని తనకు కోటి రూపాయలు పుట్టటం ఆశ్చర్యం కాదని అన్నారు. తన తాతగారైనగోపాలం 35 ఎకరాలను సీలింగులో పేదలకు పంచారని తెలిపారు. సంపన్న కుటుంబానికి చెందిన తాను జడ్పిటిసి ప్రలోబాలలో పడి డబ్బు పోగొట్టుకున్నానని తెలిపారు.ఇది తెలిసి తన డబ్బు తనకు ఇవ్వాలని రోజులు తరబడి తిరిగినా ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించానని తెలిపారు. పోలీసులు న్యాయం చేస్తారని నమ్మకం ఉందని అన్నారు. రైస్ పుల్లింగ్ పేరిట జడ్పిటిసి అనేక మంది నుంచి డబ్బులు కాచేసాడని ఆరోపించారు.దీనికి సంబంధించి2010లో కర్ణాటక రాష్ట్రంలో కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. జడ్పిటిసి చేసే మోసాలపై తన వద్ద ఆడియో రికార్డులు ఉన్నాయని వీటన్నింటిపై పోలీసులకు పూర్తిస్థాయిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.జడ్పిటిసి చేసే మోసాలను అరికట్టాల్సి ఉందని సర్పంచ్ అన్నారు. పోలీసుల దర్యాప్తులో అన్ని విషయాలు వెలుగు చూస్తాయనే నమ్మకాన్ని వెలిబుచ్చారు.తన డబ్బు తనకు అప్పగిస్తే తాను పెట్టిన కేసును ఉపసంహరించుకుంటానని ఈ సందర్భంగా సర్పంచ్ విలేకరులకు తెలిపారు. జడ్పిటిసి పై తాను చేసిన ఫిర్యాదు వల్ల తనకు ప్రాణహాని ఉందని ఈయన తెలిపారు



# మత యుద్ధోన్మాదాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం.

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.**

**నర్సంపేట,మార్చి 23 (ప్రజాక్షేత్రం):**స్వేచ్ఛ స్వాతంత్రం ప్రజాస్వామ్య పరిరక్షణకై వినాశనకర దోపిడి మతోన్మాద యుద్ధోన్మాద విధానాల పాలనను వ్యతిరేకిస్తూ సమ సమాజ స్థాపనకు ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయడమే ఏకైక ప్రత్యామ్నాయమని ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఆదివారం రోజు నర్సంపేట పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీలో కామ్రేడ్ బైరబోయిన నరసయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమెరికన్ సామ్రాజ్యవాదం పెచ్చరిల్లిపోతూ పాలస్తీనా ఇజ్రాయిల్ లాటిన్ అమెరికా లాంటి తదితర దేశాలలో యుద్ధాలను రెచ్చగొడుతున్నదని వేలాది మంది ప్రాణాలను బలి తీసుకుంటుందని ట్రంపు చర్యలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు వెనుకబడిన దేశాల అభివృద్ధికి పెను ప్రమాదంగా మారిందని అలాంటి అమెరికా ట్రంపు చర్యలకు మోడీ ప్రభుత్వం వత్తాసు పలకడం సిగ్గుచేటు అన్నారు.ఒకే దేశం ఒకే అంటూ అంటూ జమిలి ఎన్నికల విధానానికి తెరలేపి నియోజకవర్గాల పునర్విభజన పేరుతో దక్షిణాది రాష్ట్రాలను నియంతృత్వంగా తమ స్వాధీనంలోకి తెచ్చుకునేందుకు మోడీ ప్రభుత్వం తాపత్రయపడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగం దారిద్ర్యం ఆకలి చావులు విపరీతంగా పెరిగి విద్యా వైద్యం కనీస వసతులు తగ్గిపోతున్నాయని ఇందుకు మోడీ ప్రభుత్వ వినాశనకర విధానాలే కారణమని ప్రజల్లో వ్యతిరేకత రాకుండా మతం భాష ప్రాంతం లను ముందు పెట్టి రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన ఆశాజనకమైన హామీలను విస్మరించి తమ ఇష్టానుసారంగా పాలన కొనసాగిస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజకీయాలకు అతీతంగా ప్రజలందరిని సమీకరించి ఉద్యమించడమే ఏకైక ప్రత్యామ్నాయమని పిలుపునిచ్చారు.


**ఎంసిపిఐ యు ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి...**

ఆదివారం రోజు విప్లవ వీర కిశోరాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లా 94వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిరుప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలను త్రుణప్రాయంగా వదిలిన భగత్ సింగ్ రాజ్ గురు దేవ్ జీవితాలు నేటి యువతకు ఎంతో ఆదర్శమని వారి అడుగుజాడల్లో ప్రమాదంలో ఉన్న దేశ సమైక్యత సమగ్రతను లౌకికత్వాన్ని కాపాడడానికి నడుం బిగించాలని పెద్దారపు #రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల పట్టణ నాయకులు ఎండి ఆరిఫ్ చొప్పరి పద్మ పోలేపాక రాజు జన్ను విజయ కొర్ర బుచ్చయ్య రాజేందర్ అజయ్ సరోజన తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు.

**నర్సంపేట,మార్చి23(ప్రజాక్షేత్రం):**సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ఏటూరునాగారంఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ,యువకులకు ప్రైవేటు రంగములో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు తేదీ 04042025 శుక్రవారం రోజున ఉదయం.10.00 గంటలకు గిరిజన భవన్ హనుమకొండ నందు జాబ్ మేళా చేపట్టనున్నట్లు పీ.ఓ తెలిపారు.విద్యార్హత 10వ తరగతి,ఇంటర్,డిగ్రీ. పి.జి. ఐ టి ఐ,డిప్లొమా,బి. ఫార్మసి,ఎం. పార్మసి,డి. ఫార్మసి, ఏఎన్ఎం, జి ఎన్ ఎం,యం బి ఏ.యం సి ఏ మరియు బి టెక్ చదివి ఉన్నవాళ్లు అర్హులుగా తెలిపారు.కావున ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ యువతీ,యువకులు తమ యొక్క బయోడేటా మరియు విద్యార్హత జిరాక్స్ ప్రతులతో తేది 04042025 శుక్రవారం రోజున ఉదయం. 10.00 గంటలకు గిరిజన భవన్, హనుమకొండ నందు జరుగు జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమము) నందు హాజరు కావలసినదిగా చిత్రా మిశ్రా ఐ.ఎ.యస్., ప్రాజెక్టు అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.


సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ఐ.టి.డి.ఏ., ఏటూరునాగారం

పత్రిక ప్రకటన

తేది:22-03-202

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ఏటూరునాగారం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి లో గల గిరి నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగములో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు తేది: 04-04-2025 శుక్రవారం రోజున ఉదయం. 10.00 గంటలకు గిరిజన భవ హనుమకొండ నందు జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమము) నిర్వహించడం జరుగుతుంది. విద్యార 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, పి.జి, ఐ టి ఐ , డిప్లొమా ,బి. ఫార్మసి, ఎం. ఫార్మసి, డి. ఫార్మసి, AN GNM, యం బి ఏ, యం సి ఏ మరియు బి టెక్ చదివి ఉండవలెను.

కావున ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు తమ యొక్క బయోడేటా మరియ విద్యార్హత జిరాక్స్ ప్రతులతో తేది: 04-04-2025 శుక్రవారం రోజున ఉదయం. 10.00 గంటల గిరిజన భవన్, హనుమకొండ నందు జరుగు జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమము) నందు హాజ కావలసినదిగా చిత్రా మిశ్రా . ఐ.ఎ.యస్., ప్రాజెక్టు అధికారి గారు ఒక ప్రకటనలో తెలిపినారు.

ప్రాజెక్టు అధికారి,
ఐ.టి.డి.ఏ., ఏటూరునాగారం.

# అన్ని వర్గాల ప్రజల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్.
- నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాం.
- కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.



**గోదావరిఖని,పెద్దపల్లి,మార్చి23(ప్రజాక్షేత్రం ):**అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు.ఆదివారం గోదావరిఖని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశాడు.నియోజకవర్గంలోని రామగుండం,పాలకుర్తి,అంతర్గాం మండలాలకు సంబంధించిన 148 కళ్యాణ లక్ష్మీ,23 షాది ముబారక్ లకు సంబంధించిన రూ.1.71 కోట్ల పైన విలువ గల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు.ఇదే క్రమంలో రామగుండం నియోజకవర్గాన్ని ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.ఇప్పటికీ ఐదోసారి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశామని ఆయన స్పష్టం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా తయారు చేసిన ఈ ప్రాంతాన్ని సుందరీకరణం చేసే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఇదే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సూచనలతో కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు.ప్రధానంగా ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన వారికి ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు.ఇదే క్రమంలో గోదావరిఖని పట్టణంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు.కొద్ది రోజుల్లోనే వ్యాపార వర్గాలకు అందుబాటులోకి వచ్చే విధంగా నిర్మాణాలు చేపడుతున్నామన్నారు.ఓ వైపు అభివృద్ధికి అడుగులు వేస్తుంటే కాలం చెల్లిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.వారికి ఇప్పటికే ప్రజలు బుద్ధి చెప్పారని,అయినప్పటికీ వారి ధోరణి మార్చుకోవడం లేదని అన్నారు.ప్రధానంగా పట్టణ వ్యాపార కేంద్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.కొద్ది రోజులు ఇబ్బందులు ఉన్నప్పటికీ భవిష్యత్తులో మంచి ఫలితాలను చూస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా ప్రతి ఒక్కరు నేరుగా తమ సమస్యలు చెప్పుకునే వీలుగా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.అలాగే ప్రభుత్వ అధికారులను సైతం అలర్ట్ చేస్తున్నామని చెప్పారు.అభివృద్ధి విషయంలో ఎక్కడ వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నామస్మరణతోనే పబ్బంగడపాలని చూస్తున్న బిఆర్ఎస్ పార్టీ.

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు పోగుల సైదులు గౌడ్.**



**మిర్యాలగూడ,మార్చి23(ప్రజా క్షేత్రం):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును విమర్శించందే కెసిఆర్,కేటీఆర్,హరీష్ రావుకి రాజకీయ మనుగడ లేదని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు పోగుల సైదులు గౌడ్ ఆరోపించారు.రాష్ట్ర విభజన జరిగి 11 సంవత్సరాల తర్వాత కూడా ఇంకా ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి పబ్బం కట్టుకోవాలని చూస్తున్నారన్నారు గడిచిన 10 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చెప్పుకునే దమ్ము లేక మా నాయకుడు చంద్రబాబు నాయుడు మీద పడి ఏడుస్తున్నారన్నారు.మీకంత దమ్ముంటే రేవంత్ రెడ్డి అడిగే వాటికి సమాధానం చెప్పండి ఆంధ్రోళ్ల భజన తిట్టడంతో 2014లో అధికారంలోకి వచ్చారన్నారు.ఆ తర్వాత నుంచి చంద్రబాబు నామస్మరణతో మాత్రమే రాజకీయంగా ఉనికిని చాటుకుంటూ ఉన్న,ఉంటూనే ఉన్న మేడిగడ్డ శిల్పి,కలియుగ మేధావి కెసిఆర్ లో ఉన్న అవకాశవాదం రెచ్చగొట్టే నాయకుడు మళ్లీ మేల్కొన్నట్టు సందేహం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజానీకం చైతన్యవంతులు కాబట్టే వారని 2023, 2024 ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని ఓడించిన తర్వాత కూడా మరలా చంద్రబాబుని గోకటం చేస్తున్నారంటే మళ్లీ తెలుగు ప్రాంతాల్లో ద్వేషాలు రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని చూస్తున్నారన్నారు.ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని టిఆర్ఎస్ నాయకులు 2023లో చంద్రబాబు నాయుడుని విమర్శించినందుకు గాను ప్రజలు చీత్కరించి పార్టీ ఓటమి గావించారని గుర్తు చేశారు.

## ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం,మార్చి 23 (ప్రజాక్షేత్రం):**తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీలో ఆదివారం పర్యటించారు.పర్యటనలో భాగంగా గుర్రాలపాడులో గుర్రాలపాడు నుంచి కోటనారాయణపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి, వెంకటగిరిలో వెంకటగిరి ఎస్సీ, బీసీ కాలనీ నుంచి గుదిమళ్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి, గుదిమళ్లలో గుదిమళ్ల నుంచి తొర్రివాగు డొంక వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం గుదిమళ్లలో జరుగుతున్న తిరుపతమ్మ తల్లి జాతరకు హాజరయ్యారు.ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో మంత్రి పొంగులేటిని ఘనంగా సత్కరించారు.స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,డైరెక్టర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి చూసి ఓర్వలేకనే పుట్ట మధు తప్పుడు ప్రచారం.

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు మతిభ్రమించింది.
- మంత్రి శ్రీధర్ బాబు తోనే మంథని అభివృద్ధి.
- రామగిరి ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ నాయకులు.



**మంథని,మార్చి 23(ప్రజాక్షేత్రం):** మంథనిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రామగిరి మండలం శ్రీపాద భవన్ ఐఎన్టియుసి ఆఫీసులో ఆదివారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు.మంథని నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో అగ్రపథంలో నిలపాలన్న దృఢ లక్ష్యంతో,ముందుచూపు ప్రణాళికలతో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అభివృద్ధిని చేతల్లో చేసి చూపిస్తున్నారని అన్నారు.శ్రీధర్ బాబు ను అభివృద్ధి విషయంలో విమర్శిస్తే జనం చేతిలో గుణపాఠం తప్పదు అని అన్నారు.కానీ కొందరు మతిభ్రమించిన బిఆర్ఎస్ నాయకులు అవివేకమైన నిరక్షరాస్యులు వారి ఉనికి కోసం మంథని ప్రజలకు మాయమాటలతో మంథనికి ఎలాంటి అభివృద్ధి నిధులు రావట్లేదని మంత్రి శ్రీధర్ బాబు పై దుష్ప్రచారాలు చేయడమే విధిగా పెట్టుకున్నారని,వారి మాటలు మంథనిలో పట్టించుకునే వారు ఎవరు లేరని అన్నారు.రామగిరి మండలంలోని రామగిరి ఖిల్లా అభివృద్ధి విషయంలో నిధుల విషయంలో విమర్శించడం పుట్ట మధు అవివేకానికి నిదర్శనమని పది సంవత్సరాలు అధికారంలో ఉండి రామగిరి ఖిల్లాకు సంబంధించి అభివృద్ధి విషయంలో ఒక్కరోజు మాట్లాడని నిధులు ఇవ్వని అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి ఎమ్మెల్యే పుట్ట మధు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రం తో పాటు రామగిరి ఖిల్లా కు జాతీయ స్థాయిలో గుర్తింపు, పర్యాటక అభివృద్ధికి గతంలోనే ఐదు కోట్లు కేటాయింపు రామగిరి ఖిల్లా అభివృద్ధికి ప్రత్యేక చొరవ శ్రీధర్ బాబు చూపరన్నారు.అభివృద్ధి అంటే నీలాగా అద్దాల మేడలు కట్టుకోవడం కాదని పుట్ట మధుకర్ పై మండిపడ్డారు.ఇసుక లారీల ప్రమాదంలో చనిపోయిన వ్యక్తుల శవాలపై పేలాలు ఏరుకునే నీచ స్థాయి పుట్ట మధుకర్ ది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రొడ్డబాబు,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం,ఉమ్మడి కమాన్ పూర్ మండలం మాజీ ఎంపీపీలు కోరుకుప్పుల నీరజా తులసి రామ్ గౌడ్,ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్,మాజీ జెడ్పిటిసిలు ఎల్లె శశిరేఖ రామ్మూర్తి,ఉమ్మడి ముత్తారం మండలం జడ్పిటిసి సభ్యుడు మైదం భారతి వరప్రసాద్,సీనియర్ నాయకులు వనం రామచంద్రరావు,మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి,మాజీ సర్పంచ్ లు తీగల సమ్మయ్య,ఎరుకల బాబురావు,దేవుని రజిత శ్రీనివాస్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండారి సదానందం,రైతు సంఘం నాయకులు ఉడుత శంకర్,మచ్చ కుర్తి శ్రీనివాసు, యూత్ కాంగ్రెస్ నాయకులు మట్ట రాజ్ కుమార్,భోగే ప్రకాష్, మోత్కూరి నవీన్,బంక మల్లేష్,గుగులోతుల ప్రవీణ్,రాంనగర్ చక్రి,బంకు సంపత్,బూడిద రాజేందర్,బుజ్జన్న నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోనమెత్తిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్.

**పెద్దపల్లి,మార్చి 23(ప్రజాక్షేత్రం):**

జూలపల్లి మండలంలోని పెద్దాపూర్,వడుకాపూర్ గ్రామాలలో పోచమ్మ బోనాల కార్యక్రమం అత్యంత వైభవంగా,కన్నుల పండుగగా,వివిధ కుల సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించగా పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూజ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలందరూ సుఖ,సంతోషాలతో,ఆయురారోగ్యాలతో,పాడిపంటతో,చల్లగా ఉండాలని ప్రార్థించారు. అనంతరం వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు విచ్చేసిన రఘువీర్ సింగ్ ను కుల సంఘ పెద్దలు మర్యాద పూర్వకంగా శాలువాతో సన్మానించారు.అనంతరం రఘువీర్ సింగ్ బోనమెత్తి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కంకణాల భారతిజ్యోతిబసు,మాల సంఘం అధ్యక్షుడు కంకణాల వెంకటేష్,నాయకులు సంకెండ్ల లక్ష్మణ్,కొప్పుల లక్ష్మణ్,రెడ్డిమల్ల దాసు,కంకణాల రాజ్ కుమార్,మద్దెల నరేష్,కంకణాల శ్రీనివాస్,కంకణాల రవి,సంకెండ్ల లక్ష్మీరాజం,సంకెండ్ల నర్సయ్య,కంకణాల లక్ష్మీనర్సయ్య,కొప్పుల నారాయణ,రెడ్డిమల్ల రాజు,వడుకాపూర్ గ్రామ కుమ్మరి శాలివాహన సంఘం నాయకులు అరికోల్ల మల్లేష్,కోరె సంపత్,శనిగరపు రాజు,అరికోల్ల కొంరయ్య,కోరెపు ఓదెలు,కోరెపు శ్రీను,వడుకాపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కన్నం రమేష్,లచ్చయ్య,శనిగరపు బక్కయ్య,గుర్రం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## విశ్వ బ్రాహ్మణ మను, మయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక కార్యక్రమం నిర్వహణ

**భీంగల్,మార్చి23(ప్రజాక్షేత్రం):** భీంగల్ పట్టణంలోని విశ్వబ్రాహ్మణ మను,మయ సంఘంలో ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా నిర్వహించే ఎన్నికలలో అధ్యక్షుడిగా రాగి రఘు,క్యాషియర్ గా దడివి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా నిచ్చమొల్ల మనోజ్,పెళ్లి పెద్దలుగా దేవాయి రాజశేఖర్,రాగి రవి,నిచ్చమొల్ల నవీన్,రాగి గంగా నారాయణ,దడివి లింగం (నాగరాజు)లను ఎన్నుకోవడం జరిగింది.సర్వసమాజ్ అభివృద్ధి కమిటీ సభ్యునికి సభ్యులందరూ పోటీపడగా నిచ్చమొల్ల రాజేశ్వర్(చందన ప్లైవుడ్) సభ్యుని పదవి దక్కించుకున్నారు.ఎన్నికైన నూతన కార్యవర్గం సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో దళితులకు పెద్దపీట.

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు.
- ఉదయ్ నగర్ కమాన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే.



**పెద్దపల్లి,మార్చి23(ప్రజాక్షేత్రం):** పెద్దపల్లి పట్టణంలోని కూనారం చౌరస్తా వద్ద గల ఎన్.ఎస్ భవన్ సమీపంలో ఆదివారం రోజున పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప సురేందర్ లు నూతనంగా నిర్మించిన ఉదయ్ నగర్ కమాన్ ను స్థానిక కాలనీ ప్రజలతో కలిసి పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన అరగంట లోపే అసెంబ్లీలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి,సుప్రీంకోర్టు తీర్పును దృష్టిలో పెట్టుకొని మాదిగ,మాదిగ ఉపకులాలు,మాల,మాల ఉపకులాల శాతం ప్రకారం దేశంలోనే మొదటిసారిగా ఎస్సీ వర్గీకరణ చేశారని అన్నారు.మాదిగలకు పెద్దన్న లాగా తొమ్మిది శాతం రిజర్వేషన్ కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి,కాంగ్రెస్ పార్టీకి మాదిగలు,మాదిగ ఉప కులాలు అండగా ఉండాలని కోరారు.పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం దళితులకు ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసిందని అన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో దళితులకు మళ్లీ ఇండ్లు ఇచ్చే అవకాశం వచ్చిందని అన్నారు.ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు.అలాగే ఉదయ్ నగర్ కాలనీలో రోడ్లు,స్మశాన వాటిక కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని,టెండర్లు సైతం పూర్తి అయ్యాయని,త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.40 సంవత్సరాల క్రితం ఉదయ్ నగర్ కాలనీ పేరు పెట్టుకుని,కాలనీ ప్రజలంతా ఐక్యంగా కాలనీ అభివృద్ధి కోసం కృషి చేశారని అభినందించారు.ఈరోజు ఉదయ్ నగర్ కాలనీ కమాన్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప,మాజీ కౌన్సిలర్లు,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఉదయ నగర్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం.

- మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే.
- యువ వికాసం ద్వారా మైనార్టీ యువకుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు.
- ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి.
- మైనారిటీ సోదరుల ఇఫ్తార్ విందులో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.


**పెద్దపల్లి,మార్చి23(ప్రజాక్షేత్రం):** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన పెద్దపల్లి ప్రాంత ముస్లిం సోదరులకు స్థానిక పెద్దపల్లి పట్టణంలోని ఎం.బి గార్డెన్స్ లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ తెలంగాణలో మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని,మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించి వారికి చదువు,ఉద్యోగాలలో పురోగతిని కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని,రానున్న రోజుల్లో యువ వికాసం ద్వారా మైనార్టీ యువకుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని అన్నారు.ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.ఆదివారం రోజున పవిత్ర రంజాన్ పురస్కరించుకొని స్థానిక ఎంబీ గార్డెన్లో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు.నియోజకవర్గంలో ముస్లింల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని,నేను ఎమ్మెల్యేగా గెలుపొందినపట్టి నుండి పెద్దపల్లి పట్టణంలో ముస్లింల స్మశాన వాటికకు (ఖాభ్రిస్తాన్) పెద్దపల్లి మండలంలోని రాఘువాపూర్ సమీపంలో రెండు ఎకరాల స్థలం కేటాయించి దాని అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందని,పేద ముస్లిం సోదరుల కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు జరుగుతుందని తెలిపారు.నియోజకవర్గంలో ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు,కాంగ్రెస్ మైనార్టీ నాయకులు,కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో ముస్లిం యువత మరియు తదితరులు పాల్గొన్నారు.



## బెట్టింగ్ యాప్స్‌పై రేవంత్ సర్కార్ ఉక్కుపాదం

### ఫిర్యాదు కోసం టోల్ ఫ్రీ నంబర్

**హైదరాబాద్,మార్చి 23(ప్రజాక్షేత్రం):**ఆన్‌లైన్ బెట్టింగ్ ప్రమాదాల నుంచి పౌరులను రక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.బెట్టింగ్ యాప్స మోసాలకు గురైనా లేదా మీకు కనిపించే బెట్టింగ్ యాప్స్‌పై 8712672222 నెంబర్‌కు వాట్సాప్‌లో ఫిర్యాదు చేయొచ్చు అని సర్కార్ తెలిపింది.




## మంథనిలో మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందు.

**పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.**

**మంథని,మార్చి23(ప్రజాక్షేత్రం):**

మంథని పట్టణంలో రంజాన్ పండుగ పురస్కరించుకొని ప్రభుత్వం తరపున ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు.ముస్లిం పెద్దలతో కలిసి ప్రార్థనలు చేశారు.మత పెద్దలకు పండ్లను తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ప్రతిరోజు ఉపవాసం చేస్తూ అల్లాను కొలుస్తున్న మైనారిటీ సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మైనారిటీ సోదరులకు బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులను కేటాయించామని, రాబోయే కాలంలో మైనారిటీలలో పేదలకు ఇండ్లు కనీస సౌకర్యాలను కల్పించే విధంగా ముందుకు పోతామన్నారు.మంథని నియోజకవర్గంలోని పెద్దపల్లి జిల్లా,భూపాలపల్లి జిల్లా వాసులందరికీ మంత్రి శ్రీధర్ బాబు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



# పెరిగిన ఎండల తాపం..
# ఇంట్లోనే చేసుకోండి చక్కటి ఐస్ క్రీం



ఎండలు మండిపోతున్నాయి. వేసవి తాపానికి చల్లటి పదార్థాలు తినాలని చాలా-మందికి ఉంటుంది. అందులో ఐస్ క్రీం అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. ప్రతి ఒక్కరూ దీనిని ఇష్టపడి మరీ తింటూ ఉంటారు. చిన్నవాళ్లు నుంచి పెద్దవాళ్ళ వరకు ప్రతి ఒక్కరూ దీనిని తింటారు. అయితే బయట కొనుక్కునే ఐస్ క్రీం కొన్ని అనారోగ్య సమస్యలను తీసుకొచ్చే అవకాశం ఉంటుంది. అందుకే చాలా మంది వేసవికాలంలో ఐస్ క్రీం తినాలనే తమ కోరికలను చంపేసుకుంటారు. అలాంటి వ్యక్తులు ఐస్ క్రీం తినాలనే కోరికను చంపుకోకుండా ఇంట్లోనే రెండు రకాల ఐస్ క్రీమ్స్ తయారు చేసుకోవచ్చు. ఆ ఐస్ క్రీమ్స్ ఏంటి? వాటిని ఏ విధంగా తయారు చేసుకోవాలి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

## 1. పుచ్చకాయ ఐస్ క్రీం

### కావలసిన పదార్థాలు

పుచ్చకాయ ముక్కలు: 4 కప్పులు (గింజలు తీసేసినవి)
చిక్కటి పాలు: 1 కప్పు
పంచదార: 1/2 కప్పు (రుచికి తగినంత)
నిమ్మరసం: 1 టేబుల్ స్పూన్
వెనిలా ఎసెన్స్: 1 టీస్పూన్ (ఐచ్ఛికం)



తయారుచేసే విధానం:పుచ్చకాయ ముక్కలను మిక్సీ జార్‌లో వేసి మెత్తగా గ్రైండ్ చేయండి.
గ్రైండ్ చేసిన పుచ్చకాయ గుజ్జును వడకట్టి రసం తీయండి.
ఒక గిన్నెలో పాలు, పంచదార వేసి పంచదార కరిగే వరకు కలపండి.
పుచ్చకాయ రసం, నిమ్మరసం, వెనిలా ఎసెన్స్ (వాడితే) వేసి బాగా కలపండి.
మిశ్రమాన్ని ఎయిర్ టైట్ కంటైనర్‌లో పోసి ఫ్రీజర్‌లో 4-5 గంటలు లేదా రాత్రంతా ఉంచండి.
ఐస్ క్రీమ్ కొంచెం గట్టిపడిన తర్వాత, దాన్ని బయటకు తీసి మళ్లీ మిక్సీలో వేసి మెత్తగా గ్రైండ్ చేయండి.
గ్రైండ్ చేసిన ఐస్ క్రీమ్‌ను మళ్లీ కంటైనర్‌లో పోసి ఫ్రీజర్‌లో 2-3 గంటలు ఉంచండి.
ఐస్ క్రీమ్ గట్టిపడిన తర్వాత, స్కూప్ చేసి సర్వ్ చేయండి.

బోలెడు ప్రయోజనాలు:పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది, కాబట్టి ఇది శరీరానికి చల్లదనాన్ని అందిస్తుంది.
ఇందులో విటమిన్ సి, విటమిన్ ఎ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.
ఇది డీహైడ్రేషన్ నివారించడానికి సహాయపడుతుంది.
ఇది వేసవిలో శరీరానికి కావలసిన పోషకాలను అందిస్తుంది.

# పెళ్లి వల్ల ఇన్ని ప్రయోజనాలా..
# తెలిస్తే అసలే వద్దనరు!

సమాజంలో పెరుగుతున్న పెళ్లి విడాకులు, అలాగే పెరుగుతున్న ఖర్చులు దృష్టిలో పెట్టుకొని చాలా మంది పెళ్లి చేసుకోకూడదు అని అనుకుంటున్నారు. మొదట్లో ఎప్పుడు పెళ్లి అని ఆరాటపడే వ్యక్తులు.. ఇప్పుడు పెళ్లి ఎందుకు చేసుకున్నాం అని బాధపడుతున్నారు. అయితే ఈ మాటలు కొన్నిసార్లు సరదాగా ఉన్నప్పటికీ.. వివాహం అనేది ప్రతి వ్యక్తికి అవసరం. పెళ్లి వల్ల అనేక ఉపయోగాలు ఉంటాయి. ఆరోగ్యపరంగానైనా, ఆర్థికపరంగానైనా, ఏవిధంగా చూసుకున్న ప్రయోజనాలు చాలానే ఉంటాయి. అయితే పెళ్లి వల్ల ఎలాంటి లాభాలు వస్తాయో ఈ స్టోరీలో తెలుసుకుందాం.



**స్థిరత్వాన్ని అందిస్తుంది**
పెళ్లి అనేది శారీరక, మానసిక శాంతి సాధనకు తోడ్పడుతుంది. వివాహం చేసుకున్నవారు తమ జీవితంలో సమతుల్యతను గుర్తించి, సుఖంగా జీవించేందుకు ప్రయత్నిస్తారు. ఒక మంచి భాగస్వామితో తమ అనుభవాలు, ఆనందాలు పంచుకుంటారు. ఇది వారి మనసుకు సంతోషం, స్థిరత్వం ఇస్తుంది. అలాగే సెక్యూరిటీగా అనిపిస్తుంది.

**శారీరక ఆరోగ్యం**
కొన్ని పరిశోధనలు ప్రకారం, పెళ్లి చేసుకున్నవారు పెళ్లి కాని వారితో పోలిస్తే ఆరోగ్యంగా ఉంటారు. పెళ్లి చేసుకోవడం వలన కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ.. ఆ సమస్యలను తీర్చుకోవడానికి తమతో పాటు ఓ వ్యక్తి ఉంటారని వారు అర్థం చేసుకొని సంతోషంగా ఉంటారు. అలాగే వారిని పెళ్లి మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండటానికి ప్రేరణ కల్పిస్తుంటుంది.

**సమాజంలో గుర్తింపు**
వివాహం చేసుకుని పిల్లలను పెంచడం వల్ల సమాజంలో మంచి గుర్తింపు సాధించవచ్చు. అలాగే పిల్లల అభివృద్ధితో మంచి ఆర్థిక పరిస్థితిని పొందడంతో పాటు మంచి గుర్తింపును సొంతం చేసుకోవచ్చు. అలాగే సమాజంలో శాంతియుతంగా, గౌరవంగా ఉండేందుకు ఈ వివాహం ఎంతగానో ఉపయోగపడుతుంది.



**వ్యక్తిగతంగా అభివృద్ధి**
పెళ్లి జీవితం వ్యక్తిగత అభివృద్ధికి దోహదం చేస్తుంది. ఇందులో కమ్యూనికేషన్, కాంప్రమైజింగ్, జీవితంలోని వివిధ సవాళ్లను ఎదుర్కొనడం వంటి అనేక అంశాలను నేర్చుకుంటాం. దీని వల్ల మనలో పాజిటీవ్ మార్పులు వస్తాయి. వివాహం వల్ల ఒక శక్తివంతమైన కుటుంబం ఏర్పడుతుంది. ఈ కుటుంబం హార్మనియస్, సంతోషకరమైన సంబంధాలతో నిండి ఉంటుంది. కుటుంబంలో సహజంగా ఉండే పరస్పర ప్రేమ, ఆనందం, వంటి అనుబంధ సంబంధాలు మన జీవితంలో కొంత సంతోషం తెస్తాయి.

# తులసి మాలతో బోలెడు ప్రయోజనాలు..

హిందూ సంప్రదాయంలో తులసి చెట్టుకు, తులసి కోటకు, తులసి మాలకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. అందుకే ప్రతిరోజు ఉదయాన్నే తులసి చెట్టుకు పూజ చేయడంతో పాటు, తులసి కోటకు కూడా మొక్కులు చెల్లిస్తుంటారు. అలాగే చాలా మంది తులసి మాలను ధరిస్తారు. అయితే కొందరికి తులసి మాలను ధరించడం వలన ఎలాంటి ఫలితాలు కలుగుతాయనేది తెలియదు. అలాంటి వారి కోసమే ఈ స్టోరీలో తులసి మాలను ఎలా వినియోగించాలి? ఆ తులసి మాల వలన కలిగే ప్రయోజనాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.



**ఆధ్యాత్మిక లాభాలు**
తులసి మొక్కను దేవతలకు సంభంధించిన మొక్కగా భావిస్తారు. అందుకే ఈ మొక్కను అనేక పవిత్ర అనుబంధాలతో కలుపుతారు. అందుకే, తులసి మాల ధరిస్తే దేవుని కృప పొందవచ్చని చెబుతుంటారు. అలాగే తులసి మాలను ధరిస్తే ఆధ్యాత్మిక శాంతిని పొందవచ్చు. ఇది మనసును కంట్రోల్ చేయడంలో సహాయపడుతుంది. అలాగే మనిషి చుట్టూ ప్రశాంతమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. తులసి మొక్కను శ్రీవిష్ణువు యొక్క ప్రియమైన మొక్కగా పరిగణించబడతారు. ఈ మాల ధరిస్తే విష్ణు కృప మీపై కలుగుతుందని నమ్ముతుంటారు.

**శారీరక ప్రయోజనాలు**
తులసి మాల ధరిస్తే శరీరంలో తులసి యొక్క ఔషధ గుణాలు ప్రభావితం అవుతాయి. ఇది శరీరంలోని టాక్సిన్లు తొలగించడంలో సహాయపడుతుంది. అలాగే ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరచడానికి సహాయపడుతుంది. తులసి అనేది ప్రాకృతిక మందుగా పరిగణించబడుతుంది. ఇది ఆస్తమా, జలుబు, జ్వరం, అధిక రక్తపోటు వంటి సమస్యలను తగ్గించడంలో ఉపయోగపడుతుంది.



**మానసిన ప్రశాంతత**
తులసి మాల ధరించడం మనసును ప్రశాంతంగా ఉంటుంది. ఇది కలుషిత ధోరణులను తగ్గించి, అధిక ఆందోళన లేదా ఒత్తిడి నుండి విముక్తి కలిగిస్తుంది. తులసి మాల ధరిస్తే, అది మనసులో సానుకూల ఆలోచనలను ప్రేరేపిస్తుంది, నెగిటివ్ భావాలను తొలగిస్తుంది. తులసి మాలను ధరిస్తే ఎలాంటి ప్రతికూల శక్తుల నుండి రక్షణ లభిస్తుంది అనేది చాలా మంది విశ్వసిస్తారు. ఇది ఒక మంచి శుభ సంకేతంగా కూడా



పరిగణించబడుతుంది. అలాగే శుభవార్తలు రావడానికి ఇది ఎంతగానో కృషి చేస్తుందని చెప్పబడుతుంది.



# హీరోలకు మాకూ అదే తేడా: పూజాహెగ్డే

హీరో, హీరోయిన్ల మధ్య వివక్ష తప్పకుండా ఉంటుందని సినీ సర్కిల్స్‌లో తరచుగా వినిపించే మాటే. కొందరు అదేం ఉండదని, మార్కెట్‌లో ఉండే స్టేజిని బట్టి ప్రియారిటీ ఉంటుంది తప్పితే.. వాళ్లు ఎక్కువ వీళ్లు తక్కువ అన్న వివక్ష ధోరణి ఉండదని చెప్తుంటారు. తాజాగా ఈ డిస్క్రిమినేషన్‌పై బుట్టబొమ్మ పూజా హెగ్గె స్పందించారు. తాను కూడా వివక్షను ఎదుర్కొన్నానని చెప్పింది. పలు సినిమా సెట్స్‌లో తనను ఈ వివక్ష పలకరించిందని, అది తనను చాలా బాధపెట్టిందని పూజా చెప్పింది. తోటి నటుల వల్ల చాలా సార్లు ఇబ్బంది పడ్డానని చెప్పింది. "ఇది అన్ని పరిశ్రమల్లోనూ ఉంది. అయితే, ఒక్కో చోట ఒక్కోరకంగా ఉంటుంది. పరిస్థితులను బట్టి దాని స్థాయిలు మారిపోతూ ఉంటాయి. ఉదాహరణకు హీరో వ్యానిటీ వ్యాన్ మూవీ షూటింగ్ జరిగే సెట్‌కు పక్కనే నిలిపి ఉంచుతారు. మిగిలిన వాళ్లవి దూరంగా ఉంటాయి. మేము బరువైన కాస్ట్యూమ్స్, భారీ లెహంగాలు ధరించి సెట్ వరకూ నడుచుకుంటూ రావాలి. కొన్నిసార్లు అది చూడటానికి బాగున్నా, అంత బరువైన దుస్తులను ఈడ్చుకుంటూ వచ్చి, షాట్ అయ్యాక అలాగే వెళ్లాల్సి ఉంటుంది. ఇదొక రకమైన వివక్ష" అని తెలిపింది.

"ఇంకొన్ని సార్లు పోస్టర్‌లో మా పేరు కూడా ఉండదు. లవ్‌స్టోరీలో నటించినా ఎలాంటి గుర్తింపు ఇవ్వరు. సినిమా అనేది సమష్టి కృషి అన్న విషయం అందరూ గుర్తించాలి. అందరూ నా అభిమాన హీరోలే. అయితే, అనుష్క శర్మ అంటే నాకెంతో ఇష్టం. ఎందుకంటే ఆమె వ్యక్తిత్వానికి నేను దగ్గరగా ఉంటా. ఒకప్పుడు ఇండస్ట్రీలో ఆమెకు ఎలాంటి సపోర్ట్‌లేదు. ఆమెలానే నాక్కూడా పార్టీలంటే ఇష్టం ఉండదు. 'అచ్చం నాలాంటి వారు ఒకరు ఉన్నందుకు సంతోషం' అనిపిస్తుంది. హాలీవుడ్‌లో స్కార్లెట్ జాన్సన్ అంటే ఇష్టం" అని పూజా హెగ్డే చెప్పుకొచ్చింది.

# టాలీవుడ్‌పై మోహన్‌లాల్ ప్రశంసలు

టాలీవుడ్ ఇండస్ట్రీపై మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రశంసలు కురిపించారు. ప్రపంచలోనే ది బెస్ట్ ఫిల్మ్ ఇండస్ట్రీ టాలీవుడ్ అని పేర్కొన్నారు. 'నాకు తెలిసి తెలుగు సినీ పరిశ్రమ దేశంలోనే బెస్ట్ ఇండస్ట్రీ. ఇక్కడ అభిమానులు చూపించే ప్రేమను మాటల్లో చెప్పలేం. నటులకు వారిచ్చే గౌరవం ఎంతో గొప్పది. నేను టాలీవుడ్ లో ఎంతో మందితో కలిసి పనిచేశాను. అక్కినేని నాగేశ్వర్ రావుతో కలిసి పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఎల్ 2 మీ అందరికీ నచ్చుతుంది. మూడో పార్టు కూడా ప్లాన్ చేస్తున్నాం. ఈ సినిమాను ఆదరించాలని కోరుతున్నా' అంటూ చెప్పుకొచ్చాడు. దిల్ రాజు మాట్లాడుతూ.. 'రాజమౌళి, సుకుమార్ మన సినిమాలను హాలీవుడ్ స్థాయికి తీసుకెళ్లారు. మలయాళ సినిమాల్లో కంటెంట్ బాగుంటుంది. అందుకే వారి సినిమాలకు తెలుగులో అభిమానులు ఎక్కువ. ఈ మూవీ కచ్చితంగా ప్రేక్షకులకు నచ్చుతుంది' అంటూ తెలిపాడు. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ఆయన నటించిన తాజా మూవీ ఎల్ 2.. ఎంపురాన్. ఈ సినిమా మార్చి 27న రిలీజ్ కాబోతోంది. దీంతో మూవీ టీమ్ భారీగా ప్రమోషన్లు చేస్తోంది. గతంలో మోహన్ లాల్ ఏ సినిమాకు చేయనంతగా తెలుగులో ప్రమోషన్లు చేస్తున్నారు. తాజాగా మూవీ టీమ్ టాలీవుడ్ బడా ప్రొడ్యూసర్ దిల్ రాజుతో కలిసి ఓ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఇందులో మోహన్ లాల్ మాట్లాడుతూ టాలీవుడ్ మీద తనకున్న ప్రేమను కురిపించారు.



## అప్పుడే చనిపోయేవాడిని: ఎస్‌జే సూర్య

**ఇదే నిజం, స్పోర్ట్స్ బ్యూరో:** ఎస్‌జే సూర్య.. పేరుకు పరిచయం అక్కర్లేదు. విలక్షణ నటుడిగా పేరుతెచ్చుకున్నాడు. ఎస్‌జే సూర్య నటనకు, డైలాగ్ డెలివరీకి ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. అయితే అతడు తన కెరీర్‌ను దర్శకుడిగా స్టార్ట్ చేశాడు. తాజాగా దర్శకుడిగా తన కెరీర్ గురించి సూర్య పంచుకున్నాడు. విక్రమ్ హీరోగా రూపొందుతున్న 'వీర ధీర శూర' సినిమాలో ఎస్‌జే సూర్య కీ రోల్ పోషించాడు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగానే తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ''ఖుషీ' సినిమా తీసినప్పుడు తొలుత నెగిటివ్ టాక్ వచ్చింది. అదే కొనసాగి ఉంటే.. చనిపోయి ఉండేవాడని. కానీ ఆ సినిమా హిట్ కావడంతోనే ఇప్పుడు ఇక్కడ ఉన్నా'' అని చెప్పాడు.

''జానర్ ఏదైనా కంటెంట్ మంచిగా ఉంటే ప్రేక్షకులు ఆ చిత్రాన్ని ఆదరిస్తున్నారు. దక్షిణాదిలోని అన్ని చిత్ర పరిశ్రమల్లో ఇదే పరిస్థితి కనిపిస్తుంది. అరుణ్ ఎంతో విభిన్నమైన కథతో దీనిని రూపొందించారు. ఆయన మంచి మనిషి. టాలెంట్ ఉన్న వ్యక్తి. వర్క్ పట్ల ఆయనకు ఉన్న అభిరుచికి నిదర్శనమే ఈ చిత్రం. 16 నిమిషాల సింగిల్ షాట్ సరిగా రాలేదని ఆయన రెండుసార్లు ఏడ్చేశారు. ఇప్పటికే ఎన్నో తెలుగు చిత్రాల్లో నటించా. కానీ ఇటీవల విడుదలైన 'సరిపోదా శనివారం' నటుడిగా నాకు ఇక్కడ



గుర్తింపు తెచ్చిపెట్టింది. 'ఖుషి'కి దర్శకుడిగా ఎంత పేరు పొందానో నటుడిగా ఆ సినిమాకు అంత ఫేమ్ సొంతం చేసుకున్నా. ఇందులో నా పాత్ర విభిన్నంగా ఉంటుంది'' అని ఎస్.జె.సూర్య తెలిపారు.

## లైంగికంగా ఆరుగురు వేధించారు

సినీ ఇండస్ట్రీలో లైంగిక వేధింపుల అంశం ఎప్పుడూ నివురుగప్పిన నిప్పులా ఉంటుంది. కాస్టింగ్ కోచ్ బారిన పడని నటీమణులు ఉండరని చెప్పొచ్చు. స్టార్ హీరోయిన్లు కూడా క్యాస్టింగ్ కోచ్ బారిన పడ్డారు. తాజాగా ఈ విషయంపై స్టార్ నటి వరలక్ష్మీ శరత్ కుమార్ తన అనుభవాలను పంచుకున్నారు. ఈ విషయంలో తనకంటూ ఎటువంటి మినహాయింపు లభించలేదని, తనను కూడా వేధింపులకు గురి చేశారని చెప్పిందామే. సినిమాల్లో కీలక పాత్రలు కూడా చేస్తోంది. పెళ్లి అయిన తర్వాత కూడా వరుసగా సినిమాల్లో నటిస్తూనే ఉంది ఈ భామ. తాజాగా ఓ షోలో పాల్గొన్న వరలక్ష్మీ తన చేదు అనుభవాలను పంచుకుంది. ఆ షోలో పాల్గొన్న ఒక యువతి ఈ విషయాలను పంచుకోవడంతో వరలక్ష్మీ కూడా తన ఎదుర్కొన్న విషయాలను బయటపెట్టింది. 'నీది నాది సేమ్. నేను కూడా చిన్నవయసులో చాలా చేదు అనుభవాలను ఎదుర్కొన్నాను. నన్ను కూడా ఐదారుగురు వేధించేవారు. కానీ నేను ఎప్పుడూ భయపడలేదు. ధైర్యంగా ముందుకు వెళ్లాను. మన హార్డ్ వర్క్ మనల్ని పైకి తీసుకొస్తుంది' అంటూ చెప్పుకొచ్చింది. ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.



PRINTED, PUBLISHED AND OWNER BY K PRAVEEN KUMAR, PRINTED AT M R PUBLICATIONS, #631880, VANASTHALIPURAM, RANGA REDDY (DIST), HYDERABAD, TELANGANA 500070.
PUBLISHED AT H.NO. 250 SHANKAR PALLY, RANGA REDDY, HYDERABAD, TELANGANA 501203. EDITOR : K PRAVEEN KUMAR. PHONE NUMBER 9177920459,
EMAIL ID : PRAJAKSHETRAM1@GMAIL.COM, HTTPS://PRAJAKSHETRAM.IN, RNI NO. TELTEL/12330